

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 11, జూన్, 2023 16 పేజీలు


## సీఎం కేసీఆర్ పాలనలో గ్రామ స్వరాజ్యం



16లో.. మంత్రి దయాకర్‌రావు

# రేపు మోగనున్న.. బడి గంట

- మన ఊరు మన బడితో సౌకర్యాల కల్పన
- పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధం
- కొనసాగుతున్న బడిబాట
- మధ్యాహ్న భోజనంలో బిర్యానీ, కిచిడీ, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ

8 లో..



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12న బడి గంట మోగనుంది. నెల పదిహేను రోజులుగా ఆట పాటలతో ఆనందంగా కాలం గడిపిన విద్యార్థులు రేపటి నుండి బడిబాట పట్టనున్నారు. ఈ మేరకు విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. కొద్దిరోజులుగా మూలన పడేసిన స్కూల్ బ్యాగులు, పుస్తకాలను బయటకు తీసి పాఠశాలలకు వెళ్లనున్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించాల్సిన పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరాయి. అక్కడి నుండి మండల రిసోర్స్ కేంద్రాలకు తరలించే పనిలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారు.



## మంత్రి చేతిపై కేసీఆర్ పేరు పచ్చబొట్టు

గుండెల్లో గూడు కట్టుకున్న కేసీఆర్‌పై అభిమానం చేతిపై చేరి శాశ్వతమైన క్షణం

8లో..









## పిజి వైద్య విద్యార్థి డా.సైఫ్ సస్పెండ్



16లో..

### కీలక నిర్ణయం తీసుకున్న యాంటిర్యాగింగ్ విభాగం

వరంగల్ ప్రభాతవార్త: కాకతీయ మెడికల్ కళాశాల పిజి వైద్య విద్యార్థి డాక్టర్ సైఫ్‌ను ఒక సంవత్సరం సస్పెండ్ చేస్తూ పరిపాలన విభాగం నిర్ణయం తీసుకున్నట్లు కళాశాల సూపరిండెంట్ దివ్వెల మోహన్ దాస్ ప్రకటించారు.

# గ్రూప్1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- 22 కేంద్రాల్లో 8851 మంది అభ్యర్థులు**

**- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 10 - ప్రభాతవార్త: ఈ నెల 11వ తేదీన ఆదివారం నాడు జరగనున్న గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నిక్కచ్చిగా పరీక్ష రాయాలని సూచించారు. శనివారం ఐడీవోసీ నుంచి గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణకు విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులు, రూట్ అధికారులు, స్క్వాడ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్ 1 పరీక్షలో



విధులు నిర్వహించే సిబ్బంది 11వ తేదీ ఉదయం 7.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టిక్కెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు. బ్లూ లేదా బ్లాక్ పెన్ మాత్రమే వినియోగించాలని, 60 మంది అభ్యర్థులకు ఒక తనిఖీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ జాగ్రత్తగా బబ్లింగ్ చేయాలని, బబ్లింగ్‌లో ఏదేని తప్పు జరిగితే తిరిగి ఓఎంఆర్ షీట్ ఇవ్వడం జరగదని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి రెండు దశల్లో నిశిత పరిశీలన చేసిన తర్వాత మాత్రమే అనుమతించాలని, 10.15 గంటల తర్వాత ఎవరినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్షా కేంద్రం గేటుకు తాళం వేయాలన్నారు. అనుమతించిన స్క్రైబ్స్‌ను మాత్రమే అనుమతించాలని, అనుమతి లేని స్క్రైబ్స్‌కు అనుమతి లేదని, పరీక్షా కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు ఎవరిని అనుమతించవద్దని, 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. పరీక్ష ముగిసే వరకు పరీక్షా కేంద్రాల నుంచి ఎవరిని బయటకు పంపవద్దని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో వెల్‌బేబీ షో

లక్ష్మీదేవిపల్లి, జూన్ 10 - ప్రభాతవార్త:



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు పాల్వంచ ప్రాజెక్టు మున్సిపాలిటీ పరిధిలోని వికలాంగుల కాలనీ మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రంలో వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, టీకాలు, తీసుకొని ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు వెల్ బేబీషో, గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ నిర్వహించి పిల్లలకు, బాలింతలకు, మహిళలకు ఆటలు, పాటలు పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందించారు. సీడీపీవో కనకదుర్గ, సూపర్‌వైజర్ అనసూయ, అంగన్‌వాడీ కమిటీ సభ్యులు చీమల స్వరూప, నాగిని, వాసం, ప్రమీల, గుగులోత్ విజయ, అంగన్‌వాడీ టీచర్లు రోజా, శ్రావణి, ఆయా చిలకమ్మ, మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఖమ్మం అమీత్‌షా బహిరంగసభను విజయవంతం చేయండి

కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీన ఖమ్మంలో జరిగే కేంద్ర హోంశాఖా మంత్రి అమీత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్, ఓబీసీ కేవీ రంగాకిరణ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా తొమ్మిది సంవత్సరాల నరేంద్రమోదీ పరిపాలనలో సాధించిన ప్రగతి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా ఈ నెల 15న గురువారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ఖమ్మం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## జీకేవోసీ కార్మికులను స్థానికంగానే సర్దుబాటు చేయాలి

కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో పనిచేస్తున్న కార్మికులను మణుగూరు ఏరియాకు బదిలీ చేయవద్దని, స్థానికంగానే సర్దుబాటు చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. శనివారం పిట్ సెక్రటరీ చెరిపల్లి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీకేవోసీ పీవో శ్రీరమేష్, మేనేజర్ మురళీలను కలిసి విన్నవించారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందిసూనత కార్మిక సమస్యలపై అడిగి విషయాలను, పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రావణ్‌కుమార్, గోపుకుమార్, విప్లవ్‌రెడ్డి, సదానందం, గణేష్, పోషం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు

చంద్రుగొండ, జూన్ 10 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రూ.3116 పెన్షన్ నుంచి మరో వెయ్యి రూపాయలు పెంచుతూ శుక్రవారం సీఎం ప్రకటించడంతో శనివారం చంద్రుగొండలో ఉన్న దివ్యాంగులు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో టీఆర్ఎస్ దిమ్మ వద్ద సీఎం, ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సీఎం అడక్కుండానే వరాలిచ్చే దేవుడంటూ మా అంగవైకల్యాన్ని మర్చిపోయేలా మమ్మల్ని తమ ఇండ్లలో చులకనగా చూడకుండా కుటుంబ సభ్యులతో పాటు సమానంగా చూసే విధంగా తమ వంతుగా కుటుంబ పోషణకు నెలకు మూడు వేలకు బదులు శుక్రవారం మంచిర్యాల సభలో మరో వెయ్యి రూపాయలు పెంచుతూ ప్రకటిస్తూ వచ్చే నెల నుంచి రూ.4116 ఇస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల గోవిందయ్య, కిరణ్, శ్రీనివాసరావు, ఎస్‌కే మీరా, రవికుమార్, కరుణాకర్, పున్నం లక్ష్మయ్య, గోవర్ధనా చారీ, ఎండీ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, జూన్ 10 - ప్రభాతవార్త: పాల్వంచలో శనివారం జరిగిన పలు శుభ, వర్ధంతి కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాత పాల్వంచ గడియకట్టలో ప్రముఖ రచయిత శిరంశెట్టి కాంతారావు మనుమరాలు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. పాల్వంచ మండలంలోని పుల్లాయిగూడెం గ్రామానికి చెందని మాజీ సర్పంచ్ శెట్టిపల్లి తిరుపతయ్య కుమార్తె వివాహం సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. నవభారత్‌కు చెందిన మాదవరపు శ్రీనివాస్ ప్రతమ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు.



## రామక్కబంజర్‌లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట



చంద్రుగొండ, జూన్ 10 - ప్రభాతవార్త: మండలంలోని దామరచర్ల పంచాయతీ రామక్కబంజర్ గ్రామంలో భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. గ్రామస్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, సర్పంచి ఇర్పా లక్ష్మీపతిలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చుంచుపల్లి, జూన్ 10 - ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.3,116 నుంచి వెయ్యి రూపాయలు అదనంగా పెంచి రూ.4,116 ఇస్తామని హామీ ఇవ్వడం పట్ల నాయకులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, దివ్యాంగులు, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఉప సర్పంచ్ రమేష్, రాజేష్, లక్ష్మణ్, రమేష్, కనుకుంట్ల రవి, తొగరు రాజశేఖర్, రామన్, కుమారస్వామిలు పాల్గొన్నారు.



# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

- నిందితుల నుంచి 75గ్రాముల బంగారు ఆభరణాలు
- రెండు ఆపిల్ ఐపాడ్స్ స్వాధీనం
- డీసీపీ సీతారాం



జనగామ, జూన్ 10 ప్రభాతవార్త : రాత్రి సమయాల్లో ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు వెస్ట్‌జోన్ డీసీపీ పి.సీతారాం తెలిపారు. శనివారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌లతో కలిసి డీసీపీ సీతారాం వివరాలు తెలియచేశారు. తమిళనాడు రాష్ట్రంలోని మధురైజిల్లా సెడవట్టి మండలం, పూసలవరం గ్రామానికి చెందిన అరుణ్‌రాజు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలో ఉంటున్నాడని, అలాగే సిద్దిపేట జిల్లాజగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన చిలసాగరపు పవన్‌కార్తిక్ అలియాస్ చిన్న అనే నిందితులు ఇద్దరు స్నేహితులని, అరుణ్ పాపుడాలు అమ్మేవాడని, పవన్‌కార్తిక్ డెలివరీ బాయ్‌గా పనిచేసేవాడని, ఇద్దరు జల్సాలకు అలవాటుపడి డబ్బులు సరిపోక ఆర్థికంగా ఇబ్బందులు అవుతుండగా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి సమయాలలో ఎవరు లేని ఇండ్లలో దొంగతనాలకు పాల్పడడం నిందితుల గత చరిత్ర అనానరు. వీరు ఇద్దరు కూడా పనుల వల్ల వచ్చేడబ్బులు కుటుంబ పోషణకు సరిపోక పోవడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని జనగామ, చేర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలలో రాత్రిసమయాలలో ఎవరులేని ఇండ్ల ఇంటిముందు పార్కు చేసిన మోటారు సైకిళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు కాగా డీసీపీ సీతారాం సూచనల మేరకు ఏసీపీ దేవేందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు సృజన్, అరుణ్ నమ్మదగిన సమాచారంతో జనగామ బస్టాండ్‌లో పెట్రోలింగ్ చేస్తుండా నిందితులు ఇద్దరు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులనుంచి రూ.3.90లక్షల విలువ చేసే 75గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.95వేల విలువచేసే రెండు ఆపిల్ ఐ ప్యాడ్స్ మొత్తం రూ.4.85విలువ చేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు సృజన్, అరుణ్, ఏఎస్ఐ శ్రీనివాసరాజు, సల్మాన్, కానిస్టేబుళ్లు, కె.మహేష్, టి.రామన్న, బి.కర్ణాకర్, కె.అనిల్‌కుమార్, ఎన్.సాగర్ లను డీసీపీ అభినందించారు.

## మొరాయించిన అత్యవసర వాహనం ప్రాణం వదిలిన అభాగ్యుడు



చెన్నారావుపేట, జూన్ 10, ప్రభాతవార్త
అత్యవసర సమయంలో ఆదుకునే అంబులెన్స్ వాహనం మొరాయించడంతో ఓ అభాగ్యుడు చికిత్స అందుకోలేక ప్రాణం వదిలిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో శనివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన శామంతుల కుమార్ ఆరోగ్యం బాగ లేకపోవడంతో అత్యవసర చికిత్స అందించేందుకు కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి 108 నెంబర్‌కు సంప్రదించారు. అట్టి వాహనం గ్రామానికి చేరుకున్న సమయంలో ఒక్కసారిగా అంబులెన్స్ బ్రేక్‌డౌన్ అయ్యి కదలలేకుండా పోయిందన్నారు. అంబులెన్స్ సిబ్బంది వెంటనే సదరు వ్యక్తిని తరళించేందుకు ఇతర ప్రాంతాల్లో ఉన్న వాహనాల కోసం ఆరా తీశారన్నారన్నారు. ఆ సమయంలో ఏ ఒక్క వాహనం సైతం అందుబాటులోకి రాలేదన్నారు. దీంతో గత్యంతరం లేక అట్టి వ్యక్తిని మరో వాహనంలో ఆసుపత్రికి తరళించారన్నారు. చికిత్స పొందకుండానే అత్యవసర వైద్యసేవలందక ప్రాణం కోల్పోయాడన్నారు. కాగా మరణించిన వ్యక్తి అంత్యక్రియలు శనివారం గ్రామంలో చేపట్టారు. అయినప్పటికి అంత్యక్రియలు పూర్తయినప్పటికి అత్యవసర వాహనం దిష్టిబొమ్మలాగా అక్కడే ఉండిపోయిందన్నారు.

బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి....

కాగా ఆపద సమయంలో ఆదుకోవాల్సిన అంబులెన్స్ మొరాయించడం మూలంగానే వ్యక్తి నిండుప్రాణం కోల్పోయాడని ముదిరాజ్ సంఘం కుల పెద్ద కాట కుమారస్వామి పేర్కొన్నారు. అంబులెన్స్‌లు ఇలా ఆగిపోతే విలువైన ప్రాణాలకు దిక్కు లేకుండా పోతుందన్నారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కడు పేదరికంలో ఉన్న మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో కుటుంబ సభ్యులతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

## అమరుల సాక్షిగా బీఆర్ఎస్‌కు ఉద్యమకారుడి రాజీనామా



నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త
ఉద్యమ ఆశయం నెరవేరలేదని, తుది దశ తెలంగాణ ఉద్యమం కొనసాగించాలని తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపానికి శ్లోక సముద్రంలో అంటించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీలో 2002 సంవత్సరంలో చేరి రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో తన చురుకైనా పాత్ర పోషిస్తూ అలుపెరగని పోరాటంతో స్వరాష్ట్ర ఏర్పాటులో ఉద్యమంలో ఎందరో మన్ననలు పొందానని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినాక రాష్ట్రం ఏర్పాటు కల సహకారం దిశగా కేసీఆర్ పాలన కొనసాగడం లేదని మరింత అప్పుల ఊబిలోకి నెట్టవేయబడిందని ఉద్యమకారులు రోడ్డున పడగా ఉద్యమ ద్రోహులు దర్జాగా రాజ్యమేలుతున్నారని అన్నారు. అమవీరుల ఆశయాలకు వ్యతిరేక పాలనను కొనసాగులుందని నిరసిస్తూ ఉద్యమకారుడిగా ఆత్మాభిమానం చంపుకోలేక బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడి పదవికి, బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, ఉద్యమ ప్రస్థానంలో ఆశీర్వదించిన ప్రజలకు సహచర ఉద్యమకారులకు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల ప్రచారం కోసమే దశాబ్ధి ఉత్సవాలు

చెన్నారావుపేట, జూన్ 10, ప్రభాతవార్త
ఎన్నికల ప్రచారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాలను నిర్వహిస్తుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గన్నెబోయిన రమేష్‌యాదవ్ అన్నారు. రైతన్నలు, నిరుద్యోగులు ఎంతమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మాత్రం ఉత్సవాలతో కాలం గడుపుతుందన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ యంత్రాంగంపై మోపడం మంచిది కాదన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచార ఆర్భాటం నిర్వహిస్తున్నారన్నారు. ఇలాంటి విష సంస్కృతి మరెక్కడ లేదన్నారు. దీనిపై ప్రజలు చైతన్యవంతులై తిప్పి కొట్టాల్సిన సమయం వచ్చిందన్నారు.

# నేరాలు-దారుణాలు

## బావిలో పడి యువకుడు మృతి



ఖానాపురం, జూన్ 10, ప్రభాతవార్త
బావిలో పడి యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన షేక్ ఆజాద్(26)ను తండ్రి మందలించాడని మనస్థాపానికి గురై ఆయుర్వేదిక్ ఆసుపత్రి సమీపంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆజాద్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఉద్యమబందు ప్రకటించాల్సిందే



నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిషలు ఉద్యమించిన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉద్యమ బందు ప్రకటించాల్సిందే అని అనాగిరిన వర్గాల ఐక్య వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర కబంద హస్తాల క్రింద చిక్కుకున్న తెలంగాణ తల్లికి విముక్తి కావాలంటూ ఆనాడు కేసిఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష తర్వాత జరిగిన పరిణామాలలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో విద్యనభ్యాసిస్తున్న విద్యావంతులైన మేదావి వర్గాలు, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ విముక్తి కోసం పోరాడారని ఆయన గుర్తు చేశారు. ఎందరో మహానుభావులు తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగం చేస్తే ఆ మహనీయుల బాటలో నడిచేందుకు కులమతాలకు అతీతంగా ఐక్యతగా తెలంగాణ జేఏసీలుగా ఏర్పాటై లాఠీలకు తూటాలకు ఎదురొడ్డి ఉద్యమం చేసిన తెలంగాణ పోరుబిడ్డలకు స్వరాష్ట్రంలో ఉద్యబందు ప్రకటించాల్సిందే అని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఉద్యమకారుల పట్ల వివక్షత చూపడం తగదన్నారు. ఇప్పటికైనా ఉద్యమబందు ప్రకటించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. వీరి వెంట నాటి ఉద్యమకారులు మామిండ్ల పెద్ద ఐలయ్య, ఎన్నమల్ల నర్సయ్య, వేముల రాజు, బొట్ల పవన్, సారయ్య, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన హాజరైన ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త
మండలంలోని జంట గ్రామాలైన రాంపూర్, మేడపల్లి గ్రామాలలో శనివారం గ్రామ దేవత సహిత సకల దేవత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలుపడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్‌లు, లావుడ్య తిరుపతి, చింతపట్ల సురేష్‌ల ఆధ్వర్యంలో గ్రామస్తులు, విగ్రహ దాతలు ఎమ్మెల్యే పెద్దిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని దేవతా మూర్తులను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట మండల ప్రజాప్రతినిధులు, విగ్రహ దాతలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## మేదరి కులస్థులు సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి..

-జిల్లా అధ్యక్షులు గైని రమేష్

-దరఖాస్తు గడువు పరిమితిని పెంచాలి..

-రుణాల దరఖాస్తుకు వయసు పరిమితి లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

మల్హర్‌రావు, జూన్ 10, ప్రభాతవార్త

మేదరి కులస్తులకు రాష్ట్రం ప్రభుత్వం కల్పించిన రూ.ఒక లక్ష సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గైని రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మల్హర్‌రావు మండలకేంద్రంలోని తాడిచర్ల గ్రామంలో మల్హర్‌రావు మండల మేదరి సంఘం అధ్యక్షులు రేపాల రమేష్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసమావేశానికి ముఖ్య



అతిధులుగా జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్యలు హాజరయ్యారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు గైని రమేష్ మాట్లాడారు. జిల్లాలోని అర్హులైన మేదరి కులస్థులు ప్రభుత్వం అందిస్తున్న పూర్తి స్థాయి రూ.ఒక లక్షను సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లాలోని అన్ని మండలాల కమిటీలు, మండలాల్లో ఉన్న ప్రతి ఒక్క జిల్లా బాధ్యులు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన విధి, విధానాలను సమావేశం వేదికగా క్లుప్తంగా వివరించారు. దరఖాస్తు దారుని వయస్సు 18నుండి 55సంవత్సరాల లోపు కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా ఫుడ్ సెక్యూరిటీ కార్డు(రేషన్ కార్డు), ఆధార్ కార్డు, మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్న కులం, ఆదాయం(రూ.ఒక లక్ష 50వేల లోపు), పాస్ ఫోటో, బ్యాంక్ ఖాతా, వీలైతే సెల్ నంబర్, పాన్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. త్వరితగతిన దరఖాస్తులు చేసుకొని జిల్లాలోని మేదరి కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వయస్సు పరిమితి లేకుండా చూడాలని, దరఖాస్తు చేసుకునేందుకు గడువును పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, మలహర్‌రావు మండల అధ్యక్షులు రేపాల రమేష్, ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్, మేదరి సంఘం నాయకులు, మహజాన నాయకులు పాడి రాజేందర్, రేపాల అంజయ్య, రేపాల రవి, రేపాల సమ్మయ్య, రేపాల నర్సయ్య, రేపాల లక్ష్మణ్, రేపాల శ్రీనివాస్, రేపాల అశోక్, రేపాల సరోజ, రేపాల సరోజన, రేపాల కొమురమ్మ, పాల్గొన్నారు.

## ఉల్వనూరు పీహెచ్‌సీలో 24 గంటల వైద్య సేవలు ప్రారంభం

- పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

పాల్వంచ, జూన్ 10 - ప్రభాతవార్త:



పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలను హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణ ప్రాంతానికి దూరంగా ఉన్న ఉల్వనూరు, పరిసర గిరిజన గ్రామాలు ఈ 24 గంటల వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతంలోని నా ప్రజల కష్టాలు తీర్చి పుట్టినగడనడ రుణం తీర్చుకోవాలన్నదే నా లక్ష్యం అని, కాలం మళ్లీ నన్ను నా ప్రాంతంలోని, ప్రతీ కుటుంబానికి మీ పెద్ద కొడుకు స్థానంలో మీకు సేవలందించడానికి నిలబెట్టడం అదృష్టం అన్నారు. తాగునీటి ఎద్దడితో బాధపడుతున్న పాల్వంచ మండలం మందెరికలపాడు గ్రామ పంచాయతీలోని ఒంటిగుడిశె, ఉల్వనూరు బంజర పంచాయతీలోని చిరాతన్‌పాడు గ్రామాలకు జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా నీటి ట్యాంకర్లతో వారికి తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

- గ్రూప్I పరీక్ష నిర్వహణపై సమీక్షించిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూన్ 10 - ప్రభాతవార్త:



గ్రూప్1 పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వినీత్ అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్పీ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీసు అధికారులతో ఆయన సమీక్షించారు. పరీక్షా కేంద్రాల నుంచి చుట్టూ 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, హాల్ టిక్కెట్, ఐడీ కార్డు తప్ప మరే ఇతర వస్తువులను అనుమతించరాదని, ఆదివారం ఉదయం 10.15 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని అన్నారు.



పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్సు సెంటర్లు, కంప్యూటర్ షాపులను ముందస్తుగా మూసివేయించాలని, విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తమకు అందిన సూచనల మేరకు రోల్ క్లారిటీ కలిగి ఉండాలన్నారు.

## ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు హత్యకేసులో సాక్షులకు మనోధైర్యాన్ని నింపిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూన్ 10 - ప్రభాతవార్త:



గత ఏడాది నవంబర్ నెలలో చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రబోడు గ్రామ శివార్లలో జరిగిన ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు హత్య కేసు న్యాయస్థానంలో ట్రయల్‌కు వచ్చినందున అట్టి కేసులో సాక్షులుగా ఉన్న 8 మందికి ఈ రోజు ఎస్పి కార్యాలయంలో ఎస్పీ వినీత్ మనోధైర్యాన్ని నింపారు. నిందితులకు న్యాయస్థానంలో శిక్షపడాలంటే సాక్షుల పాత్ర చాలా కీలకమని అన్నారు. నిర్భయంగా ఘటన జరిగిన సమయంలో ఏమైందో గౌరవ కోర్టు వారికి సాక్షులు తెలియపరిస్తే ఎలాంటి కేసులోనైనా నిందితులకు శిక్షపడే విధంగా చేయవచ్చని అన్నారు.

## వృద్దులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక వాహనం

కొత్తగూడెం టౌన్, జూన్ 10 - ప్రభాతవార్త:





జిల్లా కలెక్టరేట్ ఐడీవోసీ కార్యాలయంలో దివ్యాంగులు, వయోవృద్దుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేసిన 8 సీట్ల బ్యాటరీ వాహనాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రారంభించారు. ఈ వాహనం ఐడీవోసీకి వచ్చే దివ్యాంగులు, వయోవృద్దులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్‌లు పాల్గొన్నారు.

## రేపు జరిగే తెలంగాణ2కే రన్‌ను విజయవంతం చేయాలి : ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూన్ 10 - ప్రభాతవార్త:

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ 2కే రన్‌లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ కోరారు. 12వ తేదీ ఉదయం 6 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ప్రకాశం స్టేడియం వరకు ఈ 2కే రన్ ఉంటుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తెలంగాణలో నియంత పాలన, లీకేజ్ పాలన

- బీఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

పాల్వంచ, జూన్ 10 - ప్రభాతవార్త:

సమైక్యవాద పాలకుల నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకెళ్లి కేసీఆర్ లాంటి నియంత చేతిలో పెట్టాల్సి వచ్చిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఒరగబెట్టిందేమీ లేదని, కేవలం ఫామ్‌హౌస్‌కు పరిమితయ్యాడని అన్నారు. నెలకు రూ.4 లక్షలు జీతాన్ని తీసుకుంటూ కొన్ని సంవత్సరాలుగా సెక్రటేరియట్‌కు రాకుండా అప్పనంగా దొబ్బి తింటున్నాడని, ఇది ఎవడబ్బ సొమ్మని అన్నారు. సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను లక్షల కోట్ల మేర అప్పుల ఊబిలో నెట్టివేశాడని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వేతన జీవులు, ఆర్టీసీ, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగులు సైతం కేసీఆర్ పాలనలో సరైన సమయానికి జీతాలు రాక తీవ్ర మానసికక్షోభకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, కొళ్లపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా నాయకులు కేతిని కుమారి, సరోజ, మార్తమ్మ, మంజు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

కొత్తగూడెం టౌన్, జూన్ 10 - ప్రభాతవార్త:



దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచిన సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మహిళా నాయకులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, మునీల, నక్క సృజన, మెరుగు అనసూయ, కేడియం కృపావేణి, కర్రీ అపర్ణ, పుట్టి సుజాత, సుప్రజ, బలగం సరిత, సుజాత పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు మహర్ధశ

**-సీఎం కేసీఆర్ వచ్చాకే, దేశానికి పట్టుకొమ్మలుగా మన పల్లెలు**

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



రాయపర్తి, జూన్ 10, ప్రభాతవార్త

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు మహర్ధశ లభిస్తుందని,సీఎం కేసీఆర్ వచ్చాకే,దేశానికి పట్టుకొమ్మలుగా మన పల్లెలు మారాయని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాయపర్తి మండలం మహబూబ్‌నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం స్థానిక సర్పంచ్ గాదె హేమలత రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నాం.60 ఏళ్ల ఉమ్మడి పాలనలో మన ప్రాంతం అభివృద్ధి జరగక వెనుకబడిపోయిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాకా సీఎం కేసీఆర్ ప్రతి సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రజలకి అందాలని సంస్కరణలు చేపట్టారు.ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ వేయడం కోసం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అత్యంత సాహసోపేతంగా పరిపాలనా సంస్కరణలు అమలు చేసింది.నిధులు,విధులు ఇస్తూ,అభివృద్ధికి పాటు పడుతున్నదన్నాని అన్నారు.మహబూబ్‌నగర్ గ్రామంలో రూ.17.13 కోట్ల రూపాయలతో నిర్మించుకున్న సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, మెటల్ రోడ్లు, మిషన్ భగీరథ నల్లాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్, అశ్విని, అశ్విని, తానాజీ వాకడే, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, బారాస మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు, బిల్లా సుధీర్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్, కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, ఎంపిటిసి చికొండ రజిత వీరస్వామి, ఉపసర్పంచ్ లక్కం సురేష్, నాయకులు పెండ్లి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గో రక్షకులకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించాలి

**-గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్**

రాయపర్తి, జూన్ 10, ప్రభాతవార్త



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గో రక్షకులకు ప్రతి పార్టీ నుండి కనీసం 5 ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు కేటాయించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు.శనివారం మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ గోశాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు లేగ దూడలను రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజశ్వర్ రావుతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం 5 ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గో రక్షకులకు కేటాయించాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గో రక్షకులకు ఎమ్మెల్సీ గా నియమించాలని అన్నారు.రాష్ట్రంలో పశుగ్రాసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాల ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ దుర్గం రోజా, సర్పంచ్ గూబ ఎల్లమ్మ, గోశాల ప్రతినిధులు లవుద్య రవీందర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి

రాయపర్తి, జూన్ 10, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి మండల సీనియర్ జర్నలిస్టులకు ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తుండగా ఇండ్ల నిర్మాణానికి నీటి కొరత ఏర్పాడడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ సురేందర్ రావు, స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, బోరు వేసి నీటి సౌకర్యాన్ని కల్పించారు.అనంతరం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి అటుగా వెళుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పురుషోత్తమును ఆదేశించారుఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీటీసీలు, బిల్లా సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన- జడ్పి చైర్మన్

ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలన వికేంద్రీకరణ కారణంగా ప్రజల చెంతకు ప్రభుత్వ పాలన అందుతుందని జడ్పిచైర్మన్ డా.సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం హనుమకొండ కలెక్టరేట్ (ఐడీఓసీ)లో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందిస్తున్న సేవలు అధికారులు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిలుగా జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, సీపీ ఏవి.రంగనాథ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 9వ రోజున సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నాము. ఈ సుపరిపాలన అంటే మంచిన పాలనా అని జనరంజకమైన పాలన అని అలాంటి పాలన తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తుందని అన్నారు. తాను తెలంగాణకు ముందు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిస్థితులను వివరిస్తూ తెలంగాణ వచ్చిన తర్వాత ఈ 9 సంవత్సరాల కాలంలో పరిపాలన పరంగా, సాంకేతిక పరంగా అన్ని రంగాలలో దేశంలో ముందంజలో ఉందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు మొక్కుబడిగా పనులు చేసవి కానీ తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా, సమతుల్యంగా, సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పథంలో పయనిస్తున్నదే తెలంగాణ ప్రభుత్వం అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి నుండి అన్ని కులాలకు, మతాలకు పెద్దపీట వేస్తుందన్నారు. మన ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వములోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గొల్ల, కురుమల్కు గొర్రె పిల్లల పంపిణి, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణి, మోటర్ వెహికిల్లు, చేపల మార్కెట్లు రజకులకు అధునాత దోభి ఘాట్లు ఉచిత కరెంటు నాయిబ్రాహ్మణులకు ఉచిత కరెంట్ శాలివాహనులకు కుండల తయారి, యంత్రాలు, పేదింటి ఆడపిల్లల వివాహాలకు తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా సాయం చేస్తూ ఆదుకొంటుందననఆనరు. కేసిఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, రైతుబందు రైతబీమా, దళితబందు, గిరిజనబందు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. మన జిల్లాలో రైతుబంధు పథకం లాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ సంస్కరణలు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి వివరించారు. జీడబ్ల్యూఎంసీ కమీషనర్ రిజ్వాన్‌బాష, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ లలితాయాదవ్, మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డి, డీఆర్వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, సీపీవో సత్యనారాయణరెడ్డి, జీఎం ఇండ్రస్టీస్ హరిప్రసాద్, డీఎండబ్ల్యూంఒ శ్రీను, ఎస్సీ ఇరిగేషన్ సుధాకర్‌రెడ్డి, టీజీవో అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, టీఎన్‌జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాయపర్తి, జూన్ 10, ప్రభాతవార్త

దివ్యాంగు పింఛన్ డబ్బులు 3016 రూపాయల నుండి 4016 రూపాయలు పెంచుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా శనివారం రాయపర్తి మండల కేంద్రంలో బస్సు స్టాండ్ ఆవరణలో మండల వికలాంగుల ఫోరమ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహ నాయక్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరి రెడ్డి, మండల నాయకులు సంకినేని ఎల్లస్వామి, వికలాంగుల ఫోరమ్ నాయకులు డెక్క విజయ్, రావుల వెంకట్ రెడ్డి, కుక్కల విక్రమ్, మంద వెంకన్న, పిన్నింటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న బాదితుడిని పరామర్శించిన చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:



వెల్నాక్స్ హాస్పిటల్‌లో గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాదపడుతూ చికిత్స పొందుతున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన రెడ్డి రవికుమార్‌ని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పరామర్శించి తన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ యందు శనివారం అమరవీరుల స్థూపం వద్ద దివ్యాంగుల వరంగల్ జిల్లా అధ్యక్షులు నూకల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ హాజరయ్యారు. పాలాభిషేకం అనంతరం మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల గొప్ప మనుసున్న మహారాజు నెలవారి పింఛన్ 3016 లను, 4116 పెంచినందుకు ఆనందం వక్తపరుస్తూ రహదారి ప్రయాణకులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పట్టణ కన్వీనర్ జనగం లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు ఆంబోతు రాజు, ఊర్మిళా, రుద్రారపు రజిత, బండారి శైలజ, కుప్పాల రజిత, తదతరులు పాల్గొన్నారు.





### దుగ్గొండిలో..

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా ఉంటున్నాడని విహెచ్‌పిఎస్ దివ్యాంగుల మండల శాఖ అధ్యక్షుడు శానబోయిన రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం విహెచ్‌పిఎస్ దివ్యాంగుల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పెన్షన్ పెంచిన సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నారన్నారు. ప్రతి దివ్యాంగుడికి ఆసరా పెన్షన్ ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నాడన్నారు. సమాజంలో దివ్యాంగులను చేరదీసి మనోధైర్యం కల్పించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింహస్వామి, పొన్నం సదయ్య, బాబురావు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కూస రమేష్, గుండెకారి రవికుమార్, బూర్గు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో..

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దివ్యాంగులు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమాస్వామి అన్నారు. వచ్చే నెల నుండి వికలాంగుల పెన్షన్ మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇలాంటి నిర్ణయం తెలంగాణ చరిత్రలో ఎల్లప్పుడు నిలిచిపోతుందన్నారు. ఉద్యమాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అలాగే రానున్న రోజుల్లో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త

కనీసం రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించడంలో మరోసారి మోసం చేసిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శనివారం జరిగిన వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను రైతు సంఘం సీనియర్ నాయకులు కడియాల వీరాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సింహారెడ్డి రైతులు కష్టపడి పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చుల కంటే తక్కువ మద్దతు ధరలు ప్రకటించి రైతులకు మోడి ప్రభుత్వం మల్లి మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలో ఒక్కటంటే ఒక్క పంటకు సైతం సీటు ప్లస్ 50 శాతం పర్సంటేజ్ ప్రామాణికాల్లో ఇవ్వక పోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, క్రిమీ సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సాగు ఖర్చులు రైతన్నలకు గుదిబండగా మారాయని ఆయన పేర్కొన్నారు. అకాల వర్షాలు, ఇతర ప్రకృతి విపత్తులు మోసుకచ్చే నష్టాలు చెప్పలేనివి కావని ఈ క్రాస్ వంటి డిజిటల్ చిక్కు ముడులతో పంటలకు అందాల్సిన భీమా సైతం అందకుండా రూపాయల కోట్లాది ప్రీమియం సొమ్ము కార్పొరేట్ గల్ల పెట్టలో చేరుతుందో తప్పా అన్నదాతకు ఊరడింపు దక్కడం లేదన్నారు. ఇప్పటికైనా రైతులందరు రైతు వ్యతిరేక మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని దీని కోసం



అన్నదాతలు ఏకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్బాస్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వెంకన్న, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి చింత రజినికాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు కే.కుమారస్వామి, నాయకులు అన్వర్, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సిఐటియు నాయకులు కడియాల మనోహర్, ప్రజా సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీసీ కులాలకు అన్యాయం



నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీసీ కులాలకు అన్యాయం అని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బంధు పేరుతో బీసీ కులాలకు లక్ష రూపాయలు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ప్రతి నిరుపేద కుటుంబానికి 10 లక్షల రూపాయల బీసీ బంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఒర్సు తిరుపతి డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ ప్రజలపై హఠాత్తుగా ఎందుకు ప్రేమ పుట్టిందో ప్రభుత్వం చెప్పాలి కేవలం ఎన్నికల్లో బీసీలల ఓట్ల కోసమే కొత్తగా బీసీ బంధు ప్రకటన చేశారు అని గతంలో బీసీ కులాల బీసీ సబ్సిడీ రుణాల కోసం దాదపు 9 లక్షల పై చిలుకు బీసీలు రుణాల కోసం అప్లికేషన్ పెట్టుకుంటే వాటిపై ఇంతవరకు ఊసే లేదు ఇవాళ లక్ష రూపాయలు ఇచ్చి బీసీ కులాలను మోసం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రభుత్వాన్నిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూలాపెల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, భూసాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతబందు ప్రకటించాలని గీతన్నల మహాధర్నా

నల్లబెల్లి, జూన్ 10, ప్రభాతవార్త



కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గౌడ కులస్తులకు సహితం వెంటనే అందించాలని, గీత బందు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శనిగరం జాతీయ రహదారిపై నల్లబెల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు, మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్ మాట్లాడుతూ కులవృత్తులను ప్రోత్సహించే ప్రభుత్వం గౌడన్నలను బీసీ కులాల్లో ఒక కులమని గుర్తించక పోవడం బాదాకరమన్నారు. మరణించిన తర్వాత వచ్చే బీమా డబ్బుల కంటే కుల వృత్తులపై జీవనం కొనసాగిస్తున్న గౌడన్నలకు ఆర్థిక సహాయం అందిస్తేనే దీమాగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా కులవృత్తులకు సంబందించిన జాబితాలో గీతా కార్మికులను చేర్చి ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల ప్రోత్సాహకంతో పాటు గీత బందు ప్రకటించాలని లేని పక్షంలో రాష్ట్రంలోని ఎక్కువ ఓటు శాతం ఉన్న గీత కార్మికుల ఆధ్వర్యంలో ఉద్యమం చేయక తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కోయల వీరన్న, చుక్క సాంబయ్య, ఆనందం, రమేష్, శ్రీనివాస్, కుమార్, రవికుమార్, ప్రవీణ్‌కుమార్, రమేష్, రాజేందర్, వినయ్, రాజు, లక్ష్మణ్, ప్రదీప్, లక్ష్మణస్వామి పాల్గొనగా వీరికి గౌడ సంఘం జిల్లా నాయకుడు తడుక అశోక్‌గౌడ్ సంఘీభావం తెలిపారు.




## బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి




నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త

హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా మహిళా రెజర్లపై వేదింపులకు పాల్పడిన బ్రీజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ప్రగతిసీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో ప్రగతిశీల యువజన సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కఠోర శ్రమతో పట్టుదలతో శ్రమచేసి దేశ ప్రతిష్టను ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన పట్ల భారత రెజ్లింగ్ సమైక్య అధ్యక్షుడు ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడైన డిసి భూషణ్ వేధింపులకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అని మహిళా మల్లయోధులకు అండగా ఉంటూ ధైర్యాన్ని నూరిపోస్తూ ప్రోత్సహించాల్సిన వాడే కాలయముడై కాటేయా చూస్తున్నప్పుడు వారి కన్నీటీ దారులు పాలకులకు కనబడడం లేదా దేశ రాజధాని అయినా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న పాలకుల కుతబెట్టి దూరంలో ఉన్న మహిళా రెజక్లర్లు చేస్తున్న ఆర్తనాధాలు వారు కారుస్తున్న కన్నీటిదారులు పాలకులకు దేశ ప్రతిష్ఠతను ఆత్మగౌరవని నిలబెట్టిన మహిళా మల్లయోధుల పోరాటానికి సంఘీభావాన్ని చాల్సిన అవసరం ఉంది. తక్షణమే ఎంపీ బ్రిడ్జిభూషణ్ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ కావాలని ఈ మనువాద పాలకులకు కాపాడుతూన్నరని నిత్యం దేశం గురించి దేశభక్తి గురించి మాట్లాడే ఈ పాలకులకు దేశ ప్రతిష్టత ఆత్మగౌరవం కంటే ప్రశ్నించారు. ఈ సమస్య కేవలం ఏడు మంది మహిళా రెజ్లర్ల సమస్యగానే చూడకుండా 140 కోట్ల మంది భారతీయుల సమస్యగా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి ధనసరి సురేష్, ఉపాధ్యక్షులు సుమన్, కానుగుల రజింత్, మెంతుల విష్ణు, పెద్ద బోయిన అశోక్, సంపత్, పూలక్క, అజయ్, గట్టి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల వృత్తులకు ర్రాష ప్రభుత్వం అందిస్తున్న ఋణ పథకంలో గీత కార్మికులను చేర్చాలి

నర్సంపేట, జూన్ 10, ప్రభాతవార్త



బీసీ కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఋణ పథకంలో గీత కార్మికులను చేర్చాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. అమరవీరుల స్థూపం వద్ద రాస్తారోకో అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలతో కుల వృత్తిని నిర్వహించే మొదటి వర్గం గౌడ కులస్తులు. ప్రమాదమని తెలిసిన గౌడ కులస్తులు గీత వృత్తిని నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. బీసీ సామాజిక వర్గంలో గౌడ కులస్తులకు ఇప్పటి వరకు ఎలాంటి రుణ, సంక్షేమ పథకాలు అందలేదన్నారు. ముదిరాజ్లకు చేపలు, మోపేడ్‌లు, యాదవులకు బర్రెలు, గొర్రెలు రెండు దఫాల ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. జనాభాలో ఒల శాతం ఉన్న బ్రాహ్మణులకు 16 ఎకరాల స్థలం, 200 కోట్లు నిధుల ఇవ్వడం జరిగిందన్నారు. 12 శాతం ఉన్న గీత కార్మికులకు ఇంత వరకు ఏమి ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ నాయకులు, గంప రాజేశ్వర్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, సోల్టీ సారయ్య గౌడ్, ఐలుమల్లు గౌడ్, సంతోష్ గౌడ్, హరిప్రసాద్ గౌడ్, రాజు గౌడ్, శోభన్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, ఆనంద్ గౌడ్, సతీష్ గౌడ్, మహేష్ గౌడ్, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## ఉద్యోగులకు పే రివిజన్ కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలి

**- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్**



**వెంకటాపురం (నూగూరు), జూన్ 10, ప్రభాతవార్త :**
ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పే రివిజన్ కమీషన్ కాలం ఈ నెలతో ముగుస్తున్నందున వెంటనే పే రివిజన్ కమీషన్ నియమించి జూలై 1వ తేదీ నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇంటీరియం రిలీఫ్ ఫండ్‌ను అమలు చేయాలని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీయు సంఘం ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్టీయు భవనంలో సంఘ పతాకం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా మొదటి వారం రోజులు ఒంటి పూట బడులను ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు వంద శాతం పాఠ్య పుస్తకాలు అందించాలని తెలిపారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, సీనియర్ న్యాయవాదులతో సంప్రదించి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కుబేర్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ పటిష్టతకు పనిచేసిన సుందరం మాష్టరును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, జిల్లా బాధ్యులు బండారి జగదీష్, రమణయ్య, రాంబాబు, శేషాచలం, గోవర్ధన్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాండ రామారావు, బాలయ్య, కవి వీరభద్రం, రాంబాబు, సల్లూరి రమేష్ బాబు, సంఘ సభ్యులు, పీరయ్య, వెంకటేశ్వర్లు, సమ్మక్క, శ్యామల, ఉషారాణి, శిరీష పాల్గొన్నారు.

## ములుగులో జాతీయ లోక్ అదాలత్

**కక్షిదారులు రాజీయే రాజమార్గం**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలిత శివజ్యోతి**



**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలిత శివజ్యోతి ఆధ్వర్యంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్‌లో నాలుగు బెంచీలు ఏర్పాటు చేసి 144 పెండింగ్ కుసులు పరిష్కారమయ్యాయి. కాంపిన్సేషన్ రూ. 9 లక్షల 50 వేలు కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు 4 రికవరీ రూ. 2 లక్షల 42 వేలు మొత్తం 148 కేసులు పరిష్కరించడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి టి. మాధవి, జూనియర్ సివిల్ జడ్జి రామ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌమ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సిహెచ్. వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, న్యాయవాదులు వై. నర్సిరెడ్డి, మసరగాని వినయ్ కుమార్, ఆర్. బిక్షపతి, కె.సునీల్ కుమార్, మేకల మానస, అశోక్, ప్రతాప్, సునీల్ కుమార్, రాజేందర్, డి. రాం సింగ్, స్వామి దాసు, పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్‌లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రుల సేవలో పోలీస్ బాస్‌లు





### నాటి ఎస్పీ అంబర్ కిశోర్ ఝూ నుండి నేటి ములుగు ఎస్పీ గౌస్ ఆలం వరకు ప్రజారోగ్యం పై పోలీస్‌ల ప్రత్యేక శ్రద్ధ

**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో అమాక గిరిజనులను ఆరోగ్యంగా ఉంచేందుకు గిరిపుత్రుల సేవలో పోలీస్ బాస్‌లు తరిస్తున్నారు. నిత్యం శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని కాపాడుకునేందుకు కృషి చేస్తునా న్నరు. నిత్యం పోలీసులు ములుగు జిల్లాలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ నిరుపేద ప్రజల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎసీ ్ప అంబర్ కిశోర్ ఝూ నుండి నేటి ములుగు ఎస్పీ గౌస్ ఆలం వరకు ములుగు ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు వైద్య సేవలందిస్తునా న్నరు. ఆదివాసీ గిరిజనులకు ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ ఉండదు. వారు నిరుపేదలు కాబట్టి వారికి దొరికిన ఆహారం తిని ఆ పూటకు కడుపునింపుకుంటారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడంలో వారికి అంతగా తెలియదు. దీనితో నిత్యం అనారోగ్యం పాలవుతుండగా గమనించిన పోలీసులు ఆదివాసీ బిడ్డల ఆరోగ్యంపై దృష్టి సారించారు. గతంలో ములుగు ఏఎస్పీగా పనిచేసిన రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో అప్పటి ఎస్సై వెంకటేశ్ వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించి గిరిజనులతో పాటు గిరిజనేతరులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్పీగా పనిచేసిన అంబర్ కిశోర్ ఝూ తాడ్వాయి మండలంలో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి సుమారు 500 మందికి పైగా గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏరా ్పటు కావడం, భూపాలపల్లి జిల్లా ఏర్పాటు కావడంతో అప్పటి ఎస్పీ భాస్కరన్ మారు గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ క్రమంలో ములుగు ప్రత్యేక జిల్లా కావడంతో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆధ్వర్యంలో తాడ్వాయి మండలంలోని మేడారం లో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ఆదివాసీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో అప్పటి సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇటీవల వెంకటాపూర్ మండల కేంద్రంలో ఈ నెల 8న ఎస్పీ గౌస్ ఆలం ఆదేశం మేరకు ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ ఆధ్వర్యంలో ములుగు సిఐ రంజిత్ కుమార్ పర్యవేక్షణలో ఎస్సై తాజోద్దీన్ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి మండలంలోని గిరిజనులకు మరియు గిరిజనేతరులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేవారు. అలాగే నూగూరు వెంకటాపురం లో ఈ నెల 10న పోలీసులు హెల్త్ క్యాంపు నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేశారు.

కరోనా సమయంలో సైతం గిరిజనులకు సేవలుపోటీ పరీక్షలకు కోచింగ్, క్రీడా మెళకువలకు పోటీలు కరోనా కాలంలో ఆదివాసీ గిరిజనులకు ములుగు పోలీసులు ఉచితంగా రేషన్ సరుకులు అందజేశారు. కరోనా నియంత్రణకు ఆదివాసీ గిరిజన బిడ్డలకు అవగాహన కల్పించడంతో పాటు మాస్కులు పంపిణీ చేశారు. ఆదివాసీలకు కప్పుకోవడానికి దుప్పట్లు, బట్టలు పంపిణీ చేయడం, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం జరిగింది. అలాగే గిరిజన యువకుల్లో పోటీ తత్వం పెంపొందించడం, వారికి క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించి ప్రోత్సహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాలతో పాటు గ్రూపు 1 నుండి గ్రూపు 4 వరకు పోటీ పరీక్షలు నిర్వహించగా ఆదివాసీ గిరిజన యువతీ యువకులకు జాకారం వైటీసీలో కోచింగ్ ఇచ్చి వారి సంక్షేమానికి కృషి చేశారు.

# వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

**సిజిఆర్ఎఫ్ చైర్మన్ పి.సత్యనారాయణ**

**వెంకటాపూర్, జూన్ 10, ప్రభాతవార్త :**
విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ పి. సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో శుక్రవారం సిజిఆర్ఎఫ్ నిర్వహించగా వినియోగదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారునికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇవ్వాల్సిన బాధ ్యత విద్యుత్ శాధికారులకు ఉందని అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో కరంటు తరచూ పోతుండటం, బూర్గుపేట ఫీడర్‌లో ఏ సమస్య ఉత్పన్నమైన లక్ష్మీదేవిపేట గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో గ్రామసు ్తలు తీవ్ర అసౌకర్యానికి గురువుతున్నారని గ్రామానికి చెందిన వినియోగదారులు పేర్కొనగా సిజిఆర్ఎఫ్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ సభ్యులు (టెక్నికల్) కె. తిరుమల్ రావు, మెంబర్ (ఫైనాన్స్) ఆర్. చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్. నరేందర్, ఎస్ఈ మల్సూర్ నాయక్, డీఈఈ నాగేశ్వర్ రావు, ఏడీఈ శైలెందర్ కుమార్, ఏఈలు సురేష్, సాయి కుమార్, వేణుగోపాల్, లైన్ ఇన్స్‌పెక్టర్ సమ్మిరెడ్డి, లైన్ మెన్ వేణు, సెక్షన్ జేఎల్ఎం హనుమాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికుల పెండింగ్ బిల్లుల చెల్లించాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన జంపాల**



**ములుగు, జూన్ 10, ప్రభాతవార్త :**
వంట కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులకు 9 నెలలుగా కోడి గ్రుడ్డు బిల్లు, వంట బిల్లులు, గౌరవ వేతనం అందలేదని తెలిపారు. ఇన్ని నెలలు పెండింగ్ ఉంటే వంట ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. మెనూ చార్జీలు పెంచకుండా సరుకులు కాంట్రాక్టర్ ద్వారా పాఠశాలకు సప్లై చేయడానికి సిద్ధం అమవుతున్న విద్యాశాఖ అధికారులు అలా జరుగాలని అనుకుంటే వంట కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 18 వరకు పెంచిన వేతనాలు బకాయిలను, పెండింగ్ బిల్లులను కార్మికుల ఖాతాలో జమచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సామల రమ, నాయకులు శ్రీనివాస్, కమలక్క, లక్ష్మి, సుగుణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ ఉత్సవాలు

**బోనం సమర్పించిన ఆర్టీసీ ఆర్ఎం**



**ఏటూర్‌నాగారం, జూన్ 10, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బొడ్రాయి 11వ వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం మహిళలు డప్పు చప్పుల్లతో ముత్యాలమ్మ బొడ్రాయికి బోనాలు సమ ర్పించారు. ఈ కార్యక్రమానికి ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత అమ్మవారికి చీరె సారెలతో పాటు బోనం సమర్పి ంచారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనంతో తరలి రావడంతో ముత్యాలమ్మ బొడ్రాయి ప్రాంతం భక్త జనంతో కిక్కిరిసిపోయింది. అర్చకులు ఎల్లా ప్రగడ రాధాకృష్ణశర్మ భక్తులు తెచ్చిన బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు జాస్తి శ్రీకాంత్, పోగు లక్ష్మీనారాయణ, సప్పిడి రాంనర్సయ్య, అలువాల శ్రీనివాస్, దీనబాంధవ స్వామి, పిట్టల శ్రీను, కత్తెర శ్రీను, కాళ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజలవద్దకే ప్రభుత్వ పాలన

## చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు



**పాలకుర్తి జూన్ 10 ప్రభాతవార్త :**

ప్రజల భాగస్వామ్యంతోనే సీఎం కేసీఆర్ ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని హరిజన కాలనీలో నూతన గ్రామపంచాయతీని ఆయన ప్రారంభించారు. కోలాటాలు నృత్యాలు, డప్పుచపుపళ్లతో గ్రామసర్పంచ్ బుర్కి కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వపరిపాలన సుపరిపాలన కొనసాగుతున్నదని, స్వరాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం ఆవిర్భవించిందని, సీఎంకేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలకు మహర్దశ పట్టిందని అన్నారు. పలుసంస్కరణలతో సమృద్ధిగా నిధులు, విధులు వచ్చి అభివృద్ధి అద్భుతంగా కొనసాగుతున్నదని, గతంలో ఎన్నడూ లేని విధంగా చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు నడుస్తున్నాయని, మౌళిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయని అన్నారు. ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు ఉండేవని, విధులు, నిధులు ఉండేవి కావని, గ్రామపంచాయతీలకు భవనాలకు కూడా దికునకలేదని, అంత దుర్భర పరిస్థితుల నుంచి సీఎం కేసీఆర్ వచ్చాకే దేశానికి పట్టుకొమ్మలుగా మన పల్లెలు మారాయని అప్పుడు ఇప్పుడు గ్రామాలు ఎట్లా ఉన్నాయి అనే విషయాన్ని ప్రజలు విశ్లేషించుకోవాలని అన్నారు. తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, గ్రామసర్పంచ్ బుర్కి కుమారస్వామి, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాటూరి యాకయ్య, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ఉపసర్పంచ్ వి.రవి, రమేష్‌రావు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షల నిర్వహణకోసం సర్వం సిద్ధం

## పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్షల నిర్వహణకోసం సర్వం సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. శనివారం సాయంత్రం జనగామ పట్టణంలోని సెయింట్‌పాల్స్ సాంఘిక సంక్షేమ పాఠశాల, ఏబీవీ జూనియర్ కళాశాల, ఏకశిల పబ్లిక్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి తనిఖీచేశారు. పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకోసం జనగామ బస్టాండ్ కూడలిలో హెల్ప్‌లైన్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు పరీక్ష కేంద్రాల వివరాలు అక్కడ తెలుసుకోవచ్చని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు వెళ్లే దారిలో విషయ సూచిక బ్యానర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వం



సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తనిఖీలో ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ రజిత, రూట్ ఆఫీసర్లు రవీందర్, అన్వర్, పూల్‌సింగ్, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

# రేపు మోగనున్న బడిగంట

(మొదటి పేజీ తరువాయి..)

పాఠశాలల పున: ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న విద్యా దినోత్సవం నిర్వహించనున్నారు. ఆ రోజున పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, 6 నుండి 10వ తరగతి వరకు ఉచితంగా నోట్ పుస్తకాలు కూడా పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయనుంది. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వారి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య, నోట్ పస్తకాలు అంజేయనున్నారు. అంతే కాకుండా ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ కూడా ఇవ్వనున్నారు. వేసవి సెలవుల్లో క్లాత్ తెప్పించి దుస్తులను కుట్టించారు. ప్రతి స ంవత్సరం ఆలస్యం అవుతున్నందున ఈ ఏడాది యూనిఫామ్ కూడా పాఠశాలలు పున: ప్రారంభ ం కాగానే అందజేయనున్నారు. గత విద్యా సంవత్సరం 1-8 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విద్యా సంవత్సరం 9వ తరగతి కూడా ఆంగ్ల మాధ్యమం అమలు చేయనున్నారు. ఈ మేరకు అంగ్ల భాషలో పుస్తకాలను ముద్రించి పుస్తకాలను పంపిణీకి సిద్ద ంగా ఉంచారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో మన ఊరు - మన బడి కార్యక్రమం అయిమలు జరుగుతుంది. గత సంవత ్సం పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రారంభించారు. ఈ ఏడాది మరి కొన్ని పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద సౌకర్యాలు కల్పి ంచి పాఠశాలలను బలోపేతం చేయనున్నారు. జిల్లాలో బడి బాట కొనసాగుతుంది. ఈ నెల 3 నుండి 9 వరకు బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, ప్రజాప్రతినిధులు పిల్లలను చేర్పించే విషయంలో చొరవ చూపారు. బడిబాట ఈ నెల 17 వరకు కొనసాగనుంది. మన ఊరు - మన బడి, బడి బాటతో 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారులు, ఉపాధ్యాయులు లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారు. పీఎం శ్రీ కింద సంవత్సరానికి ఎంపికైన పాఠశాలలకు రూ. 50 లక్షల వరకు నిధులు మంజూరు చేయనున్నారు. దీంతో ఆయా పాఠశాలల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కలిగి డిజిటలైజేషన్ కానున్నాయి. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తయారవుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు మద్యాహ్న భోజనం అమలు చేస్తన్నారు. 2023-24 సంవత్సరంలో మెను కూడా పెంచారు. ఈ మేరకు ప్రభుత ్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రుడ్డు, అన్నం, సాంబారు. ఆకుకూరలు, కూరగాయలు వాటితో పాటు అదనంగా కిచిడీ, బిర్యానీ, మిక్సి డ్ వెజిటబుల్ కర్రీ కూడా మద్యాహ్నం భోజనంలో విద్యార్థుకు అందజేయనున్నారు. పెరిగిన ధరలకనుగుణంగా బిల్లులు కూడా పెంచాలని లేని పక్షంలో కొత్త మెను అమలు చేయాలంటే నష్టపోవాల్సి వస్తుందని మద్యాహ్న భోజన పథక ఏజెన్సీ సభ్యులు అంటున్నారు. నిర్వహణ భారమవుతుందంటున్నారు. బిల్లులు కూడా నెలవారీగా రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఈ విద్యాశాఖ క్యాలెండర్‌ను కూడా విడుదల చేసింది. పాఠశాలల పనిదినాలు, ఎఫ్ఎ-1. 2, 3. 4, ఎస్ఎ-1. 2, దసరా, క్రిస్మస్, సంక్రాంతి సెలవులు, పదవ తరగతి ప్రీ ఫైనల్, వార్షి ్క పరీక్షలకు సంబంధించి కూడా విద్యాశాఖ ప్రకటించింది. నిర్ణయించిన క్యాలెండర్‌ను అమలు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం నిర్ణయించిన ఫీజులు మోతమోగిస్తున్నాయని సామాన్యులు చెల్లించే పరిస్థితి లేనందున అధిక ఫీజుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అంటున్నారరు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేస్తున్నారు. అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేశారు. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యా సంవత్సరం సాఫీగా జరగాలని తల్లిదండ్రులు, విదా ్యర్థులు కోరుకుంటున్నారు.

# మంత్రి చేతిపై కేసీఆర్ పేరు పచ్చబొట్టు

## గుండెల్లో గూడు కట్టుకున్న కేసీఆర్‌పై అభిమానం

## చేతిపై చేరి శాశ్వతమైన క్షణం



**ప్రభాతవార్త- హన్మకొండ:**

గిరిజన స్టాల్స్‌ను సందర్శిస్తున్న మంత్రికి అక్కడ స్టాల్స్ నిర్వాహకులు వాటి ప్రత్యేకతను వివరించారు. అదే సమయంలో పచ్చబొట్టు స్టాల్ కనిపించడంతో మంత్రి సత్యవతి రాథోడ్ తన చేతిపై ముఖ్యమంత్రి కేసిఆర్‌కి పేరును పచ్చబొట్టు వేయాలని సూచించారు. నిర్వాహకులు పచ్చబొట్టు నొప్పితో కూడినది అని చెప్పిన మంత్రి కేసిఆర్ పేరును వేయాలి అని వారికి తెలిపారు. నొప్పిని భరిస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేరు పచ్చబొట్టు వేయించుకున్నారు. కొమురం భీమ్ సహచరుడు వెడ్మ రాము కోడలు రాంబాబు మంత్రికి పచ్చబొట్టు వేశారని తెలుసుకుని మంత్రి ఆనందించారు. పచ్చబొట్టు వేసినందుకు బహుమానం అందించారు. అంతరించిపోతున్న గిరిజన సాంస్కృతులను ప్రోత్సహించాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా అణచివేతకు, వెనుకబాటుకు గురైన గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా చేసిన నాయకుడు సీఎం కేసిఆర్, గిరిజన ఆరాధ్య దైవం అయిన కేసిఆర్, పోడు భూములకు పట్టాలు తండాలను గ్రామపంచాయతీలు చేయడంతో పాటు, రోడ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ భవనాలు, గిరిజన రిజర్వేషన్ 10 శాతం పెంచి మా గిరిజన జీవితాల్లో వెలుగులు నింపారు. గిరిజనులు వృద్ధిలోకి వచ్చే విధంగా గిరిజన విద్యాలయాలను ఏర్పాటు చేసి నాణ్యమైన భోజనం సౌకర్యాలతో పాటు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచంద్రునాయక్, జెసిసి చైర్మన్ వాల్యానాయక్, బంజారా సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ్‌లాల్‌నాయక్, ఇన్‌కమ్ ట్రాక్స్ కమీషనర్ జీవన్‌లాల్, బిఆర్ఎస్ నాయకులు, రామవత్ విష్ణు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, అడీషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి కెసిఆర్ వికలాంగుల పక్షపాతి

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

## వికలాంగుల ఫోరం వ్యవస్తాపక అధ్యక్షులు ఎండి.అజీమ్

**వరంగల్ జూన్10 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వికలాంగుల పక్షపాతి అని మరోసారి నిరూపించు కున్నారని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.అజీమ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్రంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల సంధర్బంగా దివ్యాంగులకు 3016 నుండి 4016 వరకు పెన్షన్‌ను పెంచినందుకు కెసిఆర చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎండి.అజీమ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను పట్టించు కోవడం లేదని 4016 రూపాయలు పెన్షన్ ఇచ్చి గౌరవిస్తుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వానికి ఋణపడి ఉంటారని ఈ సంధర్బంగా ఆయన అభిమాణం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యర్శి అంబటి రాజేందర్, గౌ సతీష్, బత్తిని రాజు. పాకాల మనోహర్, అడ్లూరి వాణి, అబ్దుల్ షబ్బీర్, సునీత, పెద్దన్న, నీలం రాజు, ఎస్‌డి అసద్, తదితరులు పాల్గొన్నారు.



# మీడియన్‌లలో ప్లాంటేషన్ చేపట్టండి

### బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా... నగరంలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి శానిటేషన్, ప్లాంటేషన్, ఎస్ టిపి, టీఎస్బిపాస్ స్థలాల పరిశీలన

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**

సెంట్రల్ మీడియన్‌లలో ప్లాంటేషన్ చేపట్టాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పోచమ్మమైదాన్ దేశాయిపేట లక్ష్మి టౌన్షిప్, ధర్మారం గ్రాండ్ ఎంట్రెన్స్ ఏరియా, వెంకట్రామా జంక్షన్, రైల్వే స్టేషన్, నాయుడు పెట్రోల్ పంపు, ఉర్సు రంగలీల మైదానం, పురావస్తు ప్రదర్శనశాల, ఖుష్ మహల్ ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్యాన్ని, సెంట్రల్ మీడియాన్‌లలో ప్లాంటేషన్‌లను పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ధర్మారం నుండి చింతల్ ఫ్లైఓవర్, నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ ప్రాంతాలలో ప్లాంటేషన్‌తో పాటు గ్యాప్ ఫీల్లింగ్స్ పూర్తి చేసి ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఖుష్ మహల్ ఏరియాలో ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, ఖీలా వరంగల్‌తో పాటు వెంకట్రామ జంక్షన్ నుండి చింతల్ ఫ్లైఓవర్ వరకు వెంకట్రామ జంక్షన్ నుండి ఎస్ఎన్ఎం క్లబ్ జంక్షన్ వరకు వెంకట్రామ జంక్షన్ నుండి గోపాలస్వామి ఆలయం వరకు మొక్కల పెంపకం చేపట్టడంతో పాటు గ్యాప్ ఫిల్లింగ్స్ పనులు పూర్తి చేయాలని, ధర్మారం గ్రౌండ్ ఎంట్రెన్స్ ప్రాంతంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, ఉర్సు ఎస్టిపిలో మిగిలిన పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం టీఎస్‌బిపాస్ క్రింద భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం వాల్ మార్ట్, ఉర్సు, హంటర్ రోడ్డు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రషీద్, సిఎంహెచ్ ఓ.డా.రాజేష్, సిహెచ్ ఓ శ్రీనివాస్ రావు, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణ రావు, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈలు శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు





### మృతుడి కుటుంబానికి

# తోటి మిత్రుల సహాయం

**కమలాపూర్ జూన్10 ప్రభాతవార్త:**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన తూపాకుల రాజ్ కుమార్ ఇటీవల మృతి చెందగా తన సేహితుని కుటుంబానికి ఆర్ధిక సహాయం చేసి అండగా నిటిచారు. తుపాకుల రాజు బాల్య మిత్రులు విషయం తెలుసుకుని 2004 విధ్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబానికి 70వేల రూపాయలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. 50వేలు మృతుడి పిల్లలకు పిక్స్‌డ్ డిపాజిట్ చేసి 20వేలు చేతి ఖర్చులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూపాకుల ఐలయ్య, స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# గ్రామాల్లోకి లయన్స్ క్లబ్ సేవలు



**భీమదేవరపల్లి జూన్10 ప్రభాతవార్త:**

గ్రామాల్లోకి లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేస్తామని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్న పరుశరాములు తెలిపారు. శనివారం చార్టర్ అధ్యక్షులు కాశిరెడ్డి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పర్యటించిన సంధర్భగా ఆయన మాట్లాడుతూ గ్రామీన పేద ప్రజలకు లయన్స్ క్లబ్ తరుపున వైధ్యం ఇతరత్రా క్యాంపులు ఏరాటు చేసి సేవలు అందుబాలోకి తెస్తామని అన్నారు. అనంతరం కొత్తకోండ జాతరలో ఉచిత సేవలు అందించినలయన్స్ క్లబ్ సభ్యులకు ప్రంశంశా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు ఉప్పుల ప్రవీణ్, కార్యదర్శి మోరె కుమార్, ఊసకోయిల ప్రకాశ్, ఊసకోయిల కిషన్, ఉడుత శ్రీనాధ్ పాల్గొన్నారు.

### యువనేతాజి ఫౌండేషన్

# ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

### ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్



**వరంగల్ జూన్10 ప్రభాతవార్త:**

యువనేతాజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజిఎం హస్పిటల్ అత్యవసర విభాగంకు చెందిన రోగులకు ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ అద్యక్షతన మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా బిజెపి శ్రేణులు వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు. ముఖ్య అతిదిగా పాల్గొని మజ్జిగ పంపిణి వితరణ ప్రారంరభించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా హస్పిటల్‌కు వచ్చిన రోగులకు రోగుల తరుపున వచ్చిన బంధువులకు మజ్జిగ పంపిణీ చేయడం మంచి విషయమని అన్నారు. సుమారు వెయ్యి మందికి మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేయడం మామూలు విషయం కాదని ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఇంకనూ ఏన్నో చేయాలని యువనేతాజి ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా బిజెపి నాయకులు చిలువేరు రవిందర్, 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, శ్రీనివాసరాజు, బొట్టు కమలాకర్, అలువుల పృధ్వి, చెన్నూరి వంశీ, ఉప్పగల్ల నరేశ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం ఏర్పాట్ల పరిశీలన

### డైటిషియన్ అధికారిపై మెస్ కాంట్రాక్టర్ ఫిర్యాదు

### డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.రమేష్‌రెడ్డి



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా జూన్ 14 నిర్వహించ తలపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన నిమిత్తమై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ డాక్టర్ రమేష్‌రెడ్డి ఎంజిఎం హాస్పిటల్ నందు జిల్లా డీఎంహెచ్వఓలు సూపర్డెంట్, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించి సమావేశంలో వారికి ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించుటకు పలు సూచనలతో దిశా నిర్ధేశము చేసారు. అనంతరము ఎంజీఎం ఆసుపత్రి వార్డులు, రోగులని అందుతున్న సౌకర్యాలపై చికిత్స పొందుతున్న పేషంట్లతో నేరుగా మాట్లాడి తెలుసుకుని వారికి అందుతున్న భోజనము తణికి చేస్తు వారికి అందుతున్న ఆహారాన్ని ఆయన తనకు వడ్డించుకుని అక్కడే తిని రుచి చూసారు. ముఖ్యంగా భోజనం మెనులో పెరుగుపై అసంతృప్తి, పండ్లు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెస్ కాంట్రాక్టర్ తనకు ఇబ్బందులకు కలిగిస్తున్న అధికారులు, నిత్యవసర సరుకులు కొనుగోలు విషయంలో డైటిషియన్ అధికారి తలదూర్చుతూ ఆయన చెప్పిన చోటే కొనుగోలు చేయాలని మిస్ కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయంలో సదరు కాంట్రాక్టర్, అధికారులు డీఎంఈని కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.





జనగామ వార్త

# ప్రజల్లో చైతన్యం తేవడానికే ప్రగతి నివేదన యాత్ర

-సంక్షేమ కార్యక్రమాల హబ్బుగా తెలంగాణ
- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 10 ప్రభాతవార్త : సంక్షేమ కార్యక్రమాల హబ్బుగా తెలంగాణ మారిందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 21రోజు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నాటికి పదవ రోజుకు చేరుకున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోజుకు ఎనిమిది గ్రామాల చొప్పున తిరిగి పల్లెప్రగతి నివేదన యాత్రపేరుతో పల్లెనిద్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ పల్లెనిద్ర ప్రగతి నివేదన యాత్ర రాష్ట్రంలోని 119నియోజకవర్గాల్లో ఎక్కడ జరగడంలేదని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకరావడానికి సీఎం కేసీఆర్ పిలుపునందుకుని వేలుచూపితే కొండబాకే విధంగా 21రోజులు 146గ్రామాలు తిరగడం జరుగుతుందన్నారు. ఈసమయంలో తిమ్మంపేటలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయడం, సంక్షేమ దినోత్సవం చేయడం సంతోషంగా ఉందని, ఇల్లులేని వారికి ఇంటిస్థలం ఇవ్వడం జరిగిందన్నారు. తాను ప్రజలకు జవాబుదారిగా ఉంటూ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తు ఉదయం ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకుంటున్నానని అన్నారు. 58,59జీవో ప్రకారం కులవృత్తులు చేసుకునే చిన్నకులాలకు వందకోట్లు కేటాయించి ఆరికి లక్షరూపాయలు ఉచితంగా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందనానన్నరు. అందులో భాగంగా సంక్షేమ దినోత్సవం రోజున 50మందికి ఇవ్వడం జరిగిందన్నారు. అభివృద్ధిలో ఘన్‌పూర్‌కు పెద్దపీట వేయడం జరిగిందని, ఇక్కడ ఏడు రిజర్వాయర్లు, రహదారులు ఉన్నాయని, ప్రగతి



నివేదన యాత్రలో ఎండనుసైతం లెక్కచేయకుండా ప్రజలు తనకోసం ఎదురుచూడడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. 22వరకు పల్లెనిద్ర నివేదన యాత్ర కొనసాగిస్తానని తెలిపారు. విడతల వారిగా దళితబంధు దళితులందరికి వస్తుందన్నారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మాజీ ఎంపీటీసీ అక్కినపల్లి బాలరాజు, జిల్లానాయకులు గుర్రం యేసుబాబు, మాతంగి దేవయ్య, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేశం, కనకం గణేష్, గుర్రం చిట్టిబాబు, లకావత్ చిరంజీవి పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 1922కేసుల పరిష్కారం

**జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :** జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జనగామ జిల్లా కోర్టులో నిర్వహించారు. ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒక క్రిమినల్ కేసును పరిష్కరించగా, 16సివిల్ కేసులు, 1877క్రిమినల్, 29బ్యాంక్ పీఎల్‌సీలు మొత్తం 1922కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో నాలుగుబెంచ్‌లు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి పోలీస్‌వారు, బ్యాంక్ అధికారులు,



ఇన్సూరెన్స్ కంపెనీ వారు పాల్గొన్నారు. సెక్రటరీ- సీనియర్ సివిల్‌జడ్జి విక్రమ్ నేతృత్వంలో కక్షిదారులందరికి సామరస్యంగా కేసులు పరిష్కరించుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి సిహెచ్.నర్మద, అదేవిధంగా రెండవ తరగతి మెజిస్ట్రేట్ డి.వెంకటరమణ ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి బారన అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి సహకారం అందించారన్నారు. అదేవిధంగా దూర ప్రాంతాల నుంచి వచ్చివారికి భోజన సదుపాయం కలుగ చేశారు. దీనికి సహకరించిన పోలీస్‌వారికి ధన్యవాదాలు తెలిపారు.

## రూట్‌మ్యాప్ కోసం హెల్ప్‌డెస్క్ సెంటర్ల ఏర్పాటు




**జనగామ టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :** గ్రూప్-1 పరీక్ష రాసే అభ్యర్థుల సెంటర్ల యొక్క వివరాలను తెలియచేయడం కోసం (రూట్‌మ్యాప్) జనగామ పట్టణంలో నాలుగు హెల్ప్‌డెస్క్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రజిత తెలిపారు. రూట్‌మ్యాప్‌కోసం గాను పట్టణంలో రైల్వేస్టేషన్ ఏరియా, బస్టాండ్ లోపల, బస్టాండ్ చౌరస్తా పోలీస్ కంట్రోల్‌రూమ్ వద్ద, నెహ్రూపార్కు వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా సెంటర్ల యొక్క వివరాలు తెలియని వారు ఏరియాల్లోగల హెల్ప్‌డెస్క్ సెంటర్లను సంప్రదించి సమాచారం పొందాలన్నారు.

## చిన్నపెండ్యాలలో ప్రగతి నివేదన యాత్ర

**చిల్పూర్, జూన్ 10 ప్రభాతవార్త :** మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని 21రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చిన్నపెండ్యాల గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి గ్రామంలోని వాడలలో పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో అమలుచేస్తున్న ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మీ, కేసీఆర్ కిట్టు, రైతుబంధు, రైతుబీమా, తదితర పథకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, ఇతర సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్య మహిళ, కేసీఆర్ కంటివెలుగు, పల్లె ప్రగతి లాంటి వినూత్నమైనటువంటి కార్యక్రమం తదితర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ప్రజలకు నివేదించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మామిడాల లింగంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెల్పుల గట్టయ్య, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి వార కళ్యాణం

**చిల్పూర్, జూన్ 10 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని వెంకన్న సన్నిధిలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారకళ్యాణంను అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కళ్యాణాన్ని తిలకించేందుకు గాను భక్తులు అధికసంఖ్యలో హాజరై తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి



కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అన్నదాతలు అంబటి సత్యనారాయణ రాజు-నిర్మల, హేమంత్‌రాజు-వాసవి కుటుంబ సభ్యులకు కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు.

## ప్రత్యేక గిరిజన అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేయాలి



**రఘునాథపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :** తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించిన ప్రభుత్వం పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రత్యేక గిరిజన అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని సేవాలాల్ సేన మండలస్థాయి సమావేశం ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబునాయక్, సేవాలాల్ కోయల్గడ్ పీఠాధిపతి రమేష్ మహరాజ్ త్రిసభ్యకమిటీ చైర్మన్ భూక్య చిన్నబాబు పాల్గొనగా మండలస్థాయి నూతన కమిటీని వారి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా అంగోత్ మోతీలాల్, సేవాలాల్ రైతుసేన భూక్యజోహార్‌నాయక్, ఉపాధ్యక్షులుగా కేతావత్ మురళి, రంజిత్‌నాయక్, కార్యదర్శిగా భూక్య సమ్మయ్య, ఆర్గనైజ్ సెక్రటరీ ధరావత్ చంద్రశేఖర్, కోశాధికారిగా కెతావత్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమిటీలు మండలస్థాయిలో సేవాలాల్ సేనను మరింత పటిష్ఠం చేసుకునేందుకు గ్రామ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు భూక్యరాజు నాయక్, నర్మెట మండల అధ్యక్షులు ధరావత్‌రమేష్ నాయక్, లింగాలఘణపురం ఇన్‌ఛార్జి రవినాయక్, ధరావత్ భిక్షపతినాయక్ పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పాలకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ వికలాంగులకు 3016నుంచి 4016రూపాయలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలకుర్తి నియోజకవర్గం దయన్న దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా దివ్యాంగులు వికలాంగులకు పెన్షన్ పెంచడం హర్షణీయమని కేసీఆర్‌కు రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు తాము అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్లయ్య, దయన్న దివానయంగుల సేవాసమితి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, నియోజకవర్గం అధ్యక్షుడు శీల అంజయ్య, జిల్లాకార్యదర్శి దిండిగాల వెంకన్న, మండలశాఖ అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజు, మధు, యాదయ్య, బి.ఉప్పలయ్య, సంధ్యారాణి, భిక్షపతి, రెడ్యానాయక్, బిక్కురాములు, గాధరి శోభ, నారగాని యాకన్న, అనపర్తి మధు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి జీపు జత గోడ పత్రిక ఆవిష్కరణ



గోవిందరావుపేట ప్రభాతవార్త:
అంగన్వాడీ జీపు జాత గోడ పత్రిక ఆవిష్కరణ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. శనివారం మండలంలోని పసర సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌తో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడారు. ముందుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 16 ఆదిలాబాద్‌లో ప్రారంభించే జీపు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఐసిడిఎస్ రక్షణ కోసం, అంగన్వాడీ ఉద్యోగులకు 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కనీస వేతనము, పెన్షను, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ అమలు పరచాలని, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని, ఆల్ ఇండియా అంగన్వాడీ యూనియన్ పిలుపునిచ్చిందని, ఈ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జీపు యాత్ర చేస్తున్నామని ఈ యాత్ర ములుగు జిల్లాలో 26, 27 తేదీల్లో ఉంటుంది అనానరు. జాపు జయప్రదం కోసం పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తరలిరావాలని, తమ సమస్యలను జీపు జాత దృష్టికి తేవాలని, జూలై 10న పెద్ద ఎత్తున కోరికల దినం పాటించి 10 కిలోమీటర్ల పాదయాత్ర నల్ల చీరలతో బ్లాక్ డే నిర్వహించి సమస్యలతో కూడిన విన్నతిపత్రాన్ని కలెక్టర్‌కి అందజేస్తూ కలెక్టరేట్లను ముట్టడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కె.సరోజన, కె.సమ్మక్క, ప్రేమకుమారి, వెంకటరమణ, రత్న కుమారి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిలుకర వెంకన్నకు గౌరవ డాక్టరేట్



పాలకుర్తి, జూన్ 10(ప్రభాతవార్త):
మండలంలోని మల్లంపల్లి గ్రామానికిచెందిన ప్రముఖ కవి, రచయిత జిలుకర వెంకన్నకు అరుదైన గౌరవం లభించింది. వెంకన్నకు అమెరికా ఫ్లోరిడాకు చెందిన ప్రముఖ యూనివర్సిటీ సోషల్ అవేర్నెస్ అండ్ పీస్ యూనివర్సిటీ వెంకన్నకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఇటీవల జైపూర్‌లో నిర్వహించిన ఇండియన్ చాప్టర్ సమావేశంలో వర్చువల్ పద్ధతిలో ప్రధానం చేశారు. రాజనీతి శాస్త్రం, జర్నలిజంలో మాస్టర్ డిగ్రీలు సాధించిన వెంకన్న సాహిత్యం, సామాజిక సేవ చేస్తున్న కృషిని గుర్తించిన యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. రాష్ట్ర ఏర్పాటులో పాట పాత్ర అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసతం పరిగణలోకి తీసుకొని మాస్ కమ్యునికేషన్‌లో అవార్డు ప్రకటించింది. వెంకన్నకు అవార్డు రావడంపట్ల కవులు, రచయితలు, కళాకారులు, పలువురు అభినందనలు వ్యక్తంచేశారు.

## దివ్యాంగుల ఫించన్ పెంచడం గర్వించదగ్గ విషయం

### -పెద్ద బోయిన శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ములుగు జిల్లా అధ్యక్షులు



గోవిందరావుపేట ప్రభాతవార్త:
మన ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులైన దివ్యాంగుల ఫించన్ పెంచడం సర్వత్ర హర్షించదగ్గ విషయం అని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి ములుగు జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. దివ్యాంగుల పెన్షన్ రూ.వెయ్యి పెంచిన సిఎం కేసీఆర్‌కి ములుగు జిల్లా తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎం జరగాలని కోరుకున్నామో వాటిని సాధించుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సాధక బాధకాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులు సమాజంలో గౌరవంగా బ్రతికే విధంగా దివ్యాంగుల పెంచాను. రూ.3016 చేసి మళ్లీ నేడు 4116 పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మరోసారి దివ్యాంగులు రుణపడి ఉంటారని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.

## సురేష్ జన్మదినం సందర్భంగా పండ్లు, బియ్యం పంపిణీ



జనగామ కల్చరల్, జూన్ 10 ప్రభాతవార్త :
జనగామ కవి, గాయకుడు రచయిత నక్క సురేష్ జన్మదినం సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో 25కిలోల బియ్యం, అరటిపండ్లు అందించి వేయిరూపాయలు ఆర్థికసాయం అందచేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్‌రాజ్ మాట్లాడుతూ శనివారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నక్కసురేష్‌కు అమ్మ ఫౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, ప్రదీప్, కుమార్‌స్వామి, విజయ్, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, పందుగ నరేష్, బింగి నరసింహులు, ఎర్రం శివ, లకాన్‌సింగ్ పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## యర్రగొల్లపహాడ్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి



జనగామ రూరల్, జూన్ 10 ప్రభాతవార్త :
జనగామ మండలంలోని యర్రగొల్లపహాడ్ గ్రామంలోని స్వయంభుగా వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి వెలిసాడని గ్రామస్తులు పూజలు చేస్తున్నారు. దేవుడి రూపాన్ని రెండురోజులుగా గ్రామస్తులు ఆరాధ్యంగా మొక్కుకోవడం జరుగుతుందని, దేవుని రూపంలో గుట్టపైన వెలువడడంతో భక్తులు పైకి వెళ్లడానికి ఇబ్బందులు పడుతుండగా యువకులు సమిష్టిగా ముందుకు వచ్చి గుట్టపైకి వెళ్లడానికి అనుకూలంగా దారి ఏర్పాటు కోసం భూ యజమాని చిర్ర శ్రీనివాస్‌రెడ్డిని అడుగగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేవుడి వరకు వెళ్లడానికి దారికి సహకారం అందిస్తానని తెలువడం జరిగింది. ఇతర దాతల సహాయంతో మరింత అభివృద్ధికి ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా గణేష్ జన్మదినవేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 10 ప్రభాతవార్త :
డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా గణేష్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకునానరు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ చే బర్త్‌డే కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించా ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అక్కినపల్లి బాలరాజు, వార్డుసభ్యురాలు బొల్లు లక్ష్మీ, విద్యార్థి సంఘం నియోజకవర్గ నాయకులు లకావత్ చిరంజీవి, జేపాల్ పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ బోనాల ఉత్సవాలు



చిల్పూర్, జూన్ 10 ప్రభాతవార్త :
చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఏడవ తేదీ నుంచి శనివారం వరకు జరుగుతున్న దుర్గమ్మ బొడ్రాయి పండుగ కు గ్రామ ఆడబిడ్డలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున బోనాలతో దుర్గాదేవి అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎదునూరి రవీందర్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, ఎంపీటీసీ కంకటి రవీందర్, బొడ్రాయి కమిటీ చైర్మన్ గంగుల సంపత్‌రెడ్డి, సమ్మక్క సారక్క చైర్మన్ మోతె శ్రీను, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వికలాంగుల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం

భూపాలపల్లి, జూన్10, (ప్రభాతవార్త)



వికలాంగుల సంక్షేమంకు సీఎం కేసిఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత్ జాగృతి అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి అన్నారు. వికలాంగులపై ఉన్న ప్రేమతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పెన్షన్‌ను 3016 నుండి 4116కు పెంచుతున్నట్లు ప్రకటించటం పట్ల హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వికలాంగులతో కలిసి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. వికలాంగుల జీవితాలలో వెలుగులను ఇవ్వటం కోసం కేసిఆర్ ఇటువంటి నిర్ణయం తీసుకోవటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు కుమారస్వామిగౌడ్, ప్రశాంత్, సదా రఘు, నర్సయ్య, సారక్క, సతీష్, శ్యాం, రమేష్, రాకేష్, జాగృతి నాయకులు అభిలాష్‌రెడ్డి, గాజుల అరుణ్, సందీప్, రాజ్‌కుమార్, బొడ్డ సాయికుమార్, పొక్కూరి శ్రీనాథ్, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న మెగా రక్తదాన శిబిరం

భూపాలపల్లి, జూన్10, (ప్రభాతవార్త)

భూపాలపల్లి పట్టణంలోని ఐటీ మాస్టర్ కంప్యూటర్ సెంటర్‌లో ఈనెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవంను పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరంను నిర్వహించటం జరుగుతుందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రక్తదానం చేసి మరోకరికి ప్రాణదాతలు కావాలని, రక్తదానం చేయటం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణంను కాపాడుతుందని వెల్లడించారు. ఐటీ మాస్టర్ కంప్యూటర్ సెంటర్‌లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంకు రక్తదాతలు హాజరై రక్తదానం చేయాలని కోరారు.

## అదనపు ఎస్పీకి ఎస్పీగా పదోన్నతి

భూపాలపల్లి, జూన్10, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ వి శ్రీనివాసులుకు ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా 1నవంబర్ 2019లో విధుల్లో చేరగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి చేశారు. 2020, 2022 మేడారం జాతరలో సమర్థవంతంగా పనిచేయగా ఎస్పీగా పదోన్నతి పొందగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అభినందించారు. ప్రమోషన్ పొందిన శ్రీనివాసులు డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నారు.

## ఔటర్‌రింగ్ రోడ్డు ప్రణాళిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, జూన్10, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రోడ్లు, భవనాల శాఖ సర్కిల్ కార్యాలయంను తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లాలో క్రమక్రమంగా అన్ని కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పూర్తి స్థాయి పరిపాలన సాగించటం జరుగుతుందన్నారు. నాటి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూపాలపల్లికి ఔటర్ రింగ్ రోడ్డు తీసుకువస్తామని మంత్రి కేటిఆర్ ప్రకటించగా వారి ప్రత్యేక చొరవతో రింగ్ రోడ్డు అమలు చేయటం జరిగిందని వెల్లడించారు. దాదాపు 22 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డు కోసం 137 ఎకరాల స్థలం అవసరం కాగా అధికారులు భూసేకరణ పనిలో ఉన్నారని అన్నారు. గణపురం మండలం కర్కపల్లి గ్రామ శివారు నుండి బాంబుల గడ్డ వరకు ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందని, దీంతో వాహనదారులకు ప్రయాణ సదుపాయం మరింత సులభం అవుతుందని అన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా పలు కేసుల పరిష్కారం

భూపాలపల్లి, జూన్10, (ప్రభాతవార్త)




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా పలు కేసులను పరిష్కరించటం జరిగింది. పట్టణంలోని సబ్ కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్‌కు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ కే జయరాంరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జీ పినారాయణబాబు హాజరై కేసుల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు, వివిధ బ్యాంకుల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ లోక్ అదాలత్‌లో యాక్సిడెంట్ కేసులు 7 రాజీకి రాగా 24 లక్షలను ఇన్సురెన్స్ కంపనీలతో రాజీ కుదుర్చుకున్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీస్ కోర్టులో 21 క్యాలండర్ కేసేస్, 1 డీవీసీ కేసు, 1 ఎంసీ కేసు పరిష్కరించబడ్డాయి. మరియు 78 కేసులలో ముద్దాయిలు నేరం అంగీకరించారు. దానికి గాను జరిమాన రూపాయలు 2,59,600 ప్రభుత్వానికి చెల్లించారు. అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టులో 11 క్యాలండర్ కేసేస్, 1 సివిల్ కేసు పరిష్కరించబడ్డాయి. దానికి గాను జరిమాన 2,32,700 చెల్లించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ రాంచందర్‌రావు, డీఎస్పీ రాములు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అదులాపురం శ్రీనివాసరావు, కార్యదర్శి ఆనందరావు, సీఐ రాంనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం

-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ



జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలమూర్తులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజను లంతా కళ్యార్పకుండా చూస్తు తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డు, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు.



# బాలుడికి పునర్జన్మ ప్రసాదించిన కిమ్స్ వైద్యులు

ఖమ్మం విద్య విభాగం, జూన్ 10, (ప్రభాతవార్త):



ఓ రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన 11 సంవత్సరాల బాలుడికి కిమ్స్ వైద్య బృందం పునర్జన్మను ప్రసాదించారు. ఈనెల 1వ తేదీన కొణిజర్ల మండల కేంద్రం సమీపంలోని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడిక్కడే మృతిచెందగా, 11 సంవత్సరాల ఈ బాలుడు పి. దివిజిత్ అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. అతన్ని ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగింది. బాలుడికి వైద్య సేవలు అందించిన వైద్యులు డాక్టర్ కాట్రగడ్డ యమున, ఆర్థోపెడిక్ డాక్టర్ మేదర మెట్ల అనీల్ కుమార్‌లు పరిశీలించారు. ఊపిరితిత్తులు,భుజం,ఎముకలు దెబ్బతిన్నట్లు గుర్తించి వెంటిలేటర్ అమర్చి విరిగిన వాటికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసి బాలుడు సంపూర్ణంగా కోలుకున్న తరువాత శనివారం డిస్‌చార్జ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులకు, హాస్పిటల్ మేనేజ్ మెంట్ బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాణాపాయం నుండి బాలుడిని కాపాడిన వైద్యులకు కిమ్స్ మేనేజ్మెంట్ వైద్యులకు అభినందనలు తెలియజేశారు.

# ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

*మహబూబాబాద్, జూన్10, ప్రభాతవార్త*

ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందిస్తూ తన ప్రగతికి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శనివారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా జడ్జి చంద్రశేఖర్‌ప్రసాద్‌లు మాట్లాడుతూ.. ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించనప్పుడే ఉద్యోగి ప్రతిభ తెలుస్తుందన్నారు. ఉద్యోగులు కూడా తనలో ఉన్న ప్రతిభను, విజ్ఞానాన్ని జోడించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెంచినవారమవుతామన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరినప్పుడే ఒక లక్ష్యంతో పనిచేయాలని నిర్దేశించుకుంటామని



ఆ లక్ష్యాల మేరకు కృషిచేస్తూ సాధించిన అనుభవాన్ని జోడించి ప్రజలకు సుపరిపాలన అందజేయాలన్నారు.

-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ: అధికారులు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని జవాబుదారితనం పెంచుకుంటూ ఆదర్శంగా పనిచేస్తే విలువతోపాటు గుర్తింపు లభిస్తాయన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత ఉద్యోగాలలో ఆరుశాతం రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచుకున్నామన్నారు. వైద్య సౌకర్యాలలో వంద పడకల ఏరియా



ఆసుపత్రిని, మెడికల్ కళాశాల మంజూరుచేసుకొని 320పడకల సాధారణ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుకొని సమీకృత జిల్లా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. క్రీడాప్రాంగణాలు మన ఊరు మనబడి పథకంతో పాఠశాలల అభివృద్ధి ప్రత్యక్షంగా కనిస్తుందని, మా తండాల్లో మారాజ్యం అనే కలను సాకారం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ ఆంగోతు బిందు, ఎఎస్పి చెన్నయ్య, అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్10, ప్రభాతవార్త*

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంటు ఉపేందర్‌లు అన్నారు. శనివారం ఈనెల 16న ఆదిలాబాద్ నుండి ప్రారంభమయ్యే జీపుజాత గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐసిడిఎస్ రక్షణ, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, అదనపు పనికి అదనపు వేతనం ఇతర సమస్యలు పరిష్కరించుకునేందుకు జీపుజాతను ప్రారంభిస్తున్నామని, ఈ నెల 27న మానుకోటకు చేరిన సందర్భంగా జరిగే బహిరంగ సభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, జయలక్ష్మిలు పాల్గొననున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిచో పోరాటాలకుఅంగన్వాడీలు సిద్ధంకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజ, మహబూబాబాద్ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు మంగ, స్నేహబిందు, నాయకులు దారా సుజాత, నలీమ, భాగ్య, హలీమ, అనురాధ, రజిని, ఉపేంద్ర, సిఐటియు కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొన్నారు.

## గ్రామస్థులకు చట్టాలపై అవగాహన




*మహబూబాబాద్ రూరల్, జూన్10, ప్రభాతవార్త*

సమాజంలో జరుగుతున్న అక్రమాలపై గ్రామస్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని అయోధ్యగ్రామంలో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు సీసీఎస్ సిఐ గంగ్రాతి మోహన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్యవివాహాల నిర్మూలన కోసం కృషిచేయాలన్నారు. గ్రామాలల్లో ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే డయల్100, షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712656935, 7901142009నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల సత్యం, సిబ్బంది అరుణ, రమేష్, ఊర్మిల, సుప్రజ, ఫీల్డ్ అసిస్టెంట్ గద్దల ఉప్పలయ్య(గాంధీ) గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్10, ప్రభాతవార్త*

పాలకులు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే ప్రభుత్వం, అధికారులు దాడులు చేయిస్తున్నారని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం తోట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాలకులు ఇచ్చిన హామీలు అమలుచేయాలని ప్రజలు ప్రశ్నిస్తే ప్రభుత్వం నిర్బంధ దండనీతిని సాగిస్తుందన్నారు. రాజ్యం నిర్బంధాన్ని సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వ్యక్తి సుగుణాలు కలిగిఉండాలని అన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల పక్షాన ఉండాలని, సంపన్నుల స్వార్థంకోసం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లాకమిటీ సభ్యులు కుర్ర మహేష్, సురేష్‌నాయక్, ప్రియాంక, రవి, సునిత, ఉపేందర్, శ్రీనివాస్, వెంకటాద్రి, విటల్, మంజుల, రమేష్, నాగజ్యోతి, శ్రీనివాస్, వెంకన్న, రమ, ఇందిర, అనూష తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సిందే




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్10, ప్రభాతవార్త*

జిల్లాలో ఇండ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. శనివారం పెరుగుకుమార్ అధ్యక్షతన జరిగిన జమీన్ జవాబ్ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఇళ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి కొందరి పెద్దలు, రియల్టర్ల చేతిల్లో బందీ అయి ఉందన్నారు. దశాబ్దిఉత్సవాల పేర పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూన్ 20న ఇంటి స్థలాల కోసం ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్‌సారథి, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, తండ సందీప్, రవీందర్, చిరంజీవి, యాకమ్మ, శంకర్, భాగ్యమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు



*మహబూబాబాద్ రూరల్, జూన్10, ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మల్యాల గ్రామశివారు సాదుతండా గ్రామపంచాయతీలో సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భూక్య వినోద రమేష్ మాట్లాడుతూ.. సుపరిపాలన వికేంద్రికరణ వలన కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడడం వలన పరిపాలన ప్రజలకు చేరువై సత్వరమే పౌర సేవలు అందుతాయన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకొని తండాలు, మా తండాలో మా రాజ్యం కల సాకారమైన కొత్త గ్రామపంచాయతీగా తండా ఏర్పడి అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు శాంతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు హరిలాల్, శంకర్, పుల్లయ్య, గణేష్, పార్వతి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి సిబ్బందిపై వేధింపులు ఆపాలి



*మహబూబాబాద్, జూన్10, ప్రభాతవార్త*

జిల్లాలోని కేసముద్రం మండలంలోని మహమూద్ పట్నం శివారు కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న నల్లతీగెల నాగలక్ష్మి, కదిరె నాగమ్మ, పోసారపు ఎల్లమ్మ, ఇస్రంపెల్లి సమ్మక్క, సంకపల్లి నాగమ్మ, వాంకుడోతు సరోజలు పాఠశాలకు చెందిన వార్డెన్, ఏఎన్ఎం, అకౌంట్ ఆఫీసర్ ముగ్గురు కలిసి తమను వేధిస్తున్నారని వెంటనే వేధింపులు ఆపాలని జిల్లా కలెక్టర్‌కు శనివారం సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 500మంది ఉన్న ఆశ్రమ పాఠశాలలో చేసిన పనులన్ని పక్కన పెట్టి తమపై ఇష్టానురీతిగా అజమాయిషి చేస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని వాపోయారు. ఇటీవల హాస్టల్‌ను సందర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు ఈ ముగ్గురిపై విచారణ జరిపించాలని పత్రికలో పచురితమైనప్పటి నుండి తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సిబ్బందికొరత ఉన్నప్పటికీ తామే అన్ని పనులు చేస్తున్నా తమపై నిందలు వేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి విషయంపై విచారణ జరిపించాలని, సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## వెంకిర్యాలలో ఆర్టీసి బస్టాండ్ ప్రారంభం

*బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సదంర భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు అరిగె సుదర్శన్, ఎంపిటిసి గండు వసంత బస వ్వయ్య, ఉప సర్పంచు కొండూరు వెంకటేశం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావమల్ల శ్రీనివాస్, సతీష్, మల్లేశం, వెంటకేశం, స్వరూప మైసయ్య, రఘుపతి, రాకేష్, బాలరాజు, గణేష్, పెద్దరాములు, చెరుకు కుమార్, మల్లేశం తదితరులున్నారు.

# ఆసక్తితో పని చేయడమే సుపరిపాలన

-అధికారులు సమన్వయం, బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

-కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామాల ఏర్పాటుతో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

-పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలలో కొత్తరూపం సంతరించుకుంది

-ఈ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

-జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి

కన్నాయిగూడెం ప్రభాతవార్త:





అధికారులు సమన్వయం, బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నూతన మండలం కన్నాయిగూడెం రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవం వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపార్టీ, జిల్లా అటివిశాఖ అధికారి రాహుల్, సిఆర్పిఎఫ్ అసిస్టెంటన కమాండర్ వినీత్‌కుమార్ సింగ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీరాజ్ శాఖ, వైద్య శాఖ, పౌరసరఫరాల శాఖ, నీటి పారుదల వాఖ, విద్యుత్ శాఖ, మత్స్యవాఖ, పశుసందర్ధక శాఖ, అధికారులు తమ శాఖలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందిస్తున్న సేవలు నివేదికలను చదివి వినిపించారు. ప్రజల గడప వద్దకు ప్రభుత్వ పాలన, పథకాలను అందించేందుకు ప్రభుత్వం పరిపాలన సులభతరం చేసిందని, నూతన జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీలు, ఏర్పాట్లు చేసిందని అన్నారు. ములుగు జిల్లాను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు కన్నాయిగూడెం మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేసుకున్నామని, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖ మొదలగు శాఖలలో సైతం పునర్వ్యవస్థీకరణ జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఈ గవర్నెన్స్ పెరిగిందని, ప్రజలు ఇంటి వద్ద నుంచి కూడా వారి సమస్యలపై దరఖాస్తు సమర్పించడానికి అవకాశం ఉందని, రైతులు పండిస్తున్న పంటను క్రాప్ బుకింగ్ ఆన్లైన్‌లో చేస్తున్నామని, ధరణి ద్వారా స్లాట్ బుక్ చేసుకొని కొద్ది సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం వివిధ రకాల అనుమతులను సింగిల్ విండో ద్వారా అందించే పాలసీలను రూపొందించిందని, పరిశ్రమల స్థాపనకు, భవనాలు నిర్మాణానికి అనేక అనుమతులు అవసరమయ్యేవని, ప్రస్తుతం టిఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమలకు, టీఎస్‌బీ పాస్ ద్వారా భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే నిర్ధిష్ట సమయంలో వివిధ శాఖల నుంచి రావాల్సిన అనుమతులు సమన్వయం చేసు కుంటూ అందిస్తున్నామని తెలిపారు. పరిపాలనలో సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్రతి శాఖ ప్రజలకు మరింత చేరువై బాధ్యతగా పనిచేస్తున్నాయని అన్నారు. జిల్లాకు జాతీయస్థాయి అవార్డు రావడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఓ ప్రసూన రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా పౌరసరఫరాల అధికారి రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, బిడబ్ల్యూ ప్రేమలత, పశుసంవర్ధక శాఖ అధికారి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, ఏపీడి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట మండలంలో ఇష్టారాజ్యంగా రోగనిర్ధారణ పరీక్షలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:



గోవిందరావుపేట మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పసర గ్రామాలలో ఇష్టారాజన్యంగారోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఎంబిబిఎస్ డాక్టర్లు, పై స్థాయి డాక్టర్‌లో రోగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తూ ఉంటారు. పసరలో కొంతమంది ఆర్ఎంపీలు రోగనిర్ధారణ చేసే అర్హత లేకున్నా, అవసరం ఉన్న లేకున్నా, మెడికల్ యాజమాన్యంతో, ల్యాబ్ నిర్వాహకులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా తోచిన విధంగా రోగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నారు. గ్రామాలలో కొంతమంది ఆర్ఎంపీలు ల్యాబ్ నిర్వాహకుల నుంచి రెండు నుంచి రూ.3లక్షలు అడ్వాన్సుగా తీసుకొని రోగికి పరీక్షలు అవసరం ఉన్న లేకున్నా పరీక్షలు చేయిస్తూ అధిక మొత్తంలో ల్యాబ్, మెడికల్ షాప్, నిర్వాహకులు రోగి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి ఆర్ఎంపీలకు మంచి కమిషన్ అందిస్తున్నట్లు గ్రామంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్ఎంపీలు సైతం రోగులకు వారికి డిస్కౌంట్‌లో వచ్చిన మెడిసిన్‌లను రాస్తూ డబ్బులను దండుకుంటున్నారు. ప్రతి ఆర్ఎంపీ మెడికల్ షాపును రన్ చేస్తూ వారిక నచ్చిన రీతిలో రోగులకు మందులు అంటగడుతున్నారు. అవసరం ఉన్న లేకున్నా, కొంతమంది ల్యాబ్ నిర్వాహకులు రోగ నిర్ధారణ పరీక్షలు చేయటానికి ఎటువంటి అర్హతలు లేకున్నా ల్యాబ్‌లకు ప్రభుత్వ పర్మిషన్ లేకున్నా ఎద స్వేచ్ఛగా ల్యాబులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు తక్షణమే స్పందించి పర్మిషన్ లేకుండా టెస్టులు చేయడానికి అర్హతులు లేకుండా నడుస్తున్న ల్యాబ్‌లను మూసి వేయాలని గ్రామాలలోని ప్రజలు కోరుకుంటున్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస అధ్యక్షతన తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నాఉరు. పేద ప్రజల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటులో భాగంగా కొత్తగా ఏర్పాటైన తంగళపల్లి మండలం మంత్రి కేటిఆర్ చొరవతో అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, జిల్లాలు ఏర్పాటైన తర్వాత పరిపాలన చాలా సులభతరమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, తహసీల్దార్ సదానందం, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






## వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

రఘునాథపల్లి, జూన్ 10 ప్రభాతవార్త :



జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్న ఆదేశాల మేరకు శనివారం మండలంలోని వెల్ది గ్రామంలో సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ ఆధ్వర్యంలో గ్రామంలోని వికలాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, ఆర్‌టీసీ ప్రతినిధి కుర్ర సురేందర్, భిక్షపతి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2కెరన్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జనగామ, జూన్ 10 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేదీన జనగామ నియోజకవర్గంలో నిర్వహించే 2కె రన్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి డీసీపీ పీ.సీతారాంతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు అందరు కూడా 2కె రన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐలు ఎలబోయిన శ్రీనివాస్, నాగబాబు, వివిధ స్టేషన్‌లకు చెందిన ఎస్ఐలు పాల్గొన్నారు.

## రాజీతో రాజమార్గం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కక్షి దారులు కేసులను రాజీ చేసుకునే వారికి లోక్ అదలత్‌లో అవకాశం ఉంటుందని జిల్లా జడ్జి ప్రేమలత అన్నారు. శనివారం కోర్టు అవరణలో జాతీయ లోక్ అదలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ చిన్న తగదాలతో సమయన్ని వృద చేసుకొకుండా రాజీయే రాజమార్గం అన్నారు.బ్యాంకులు, బిఎస్ఎన్‌లు ప్రభుత్వ సంస్థల బకాయిలను సెటిల్మెంట్ చేయడం జరిగిందన్నారు.చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గియిండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ్య, జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు,చింతోజు భాస్కర్,లక్ష్మణ్,అనిల్ కుమర్, వేణు,తదితరులు పాల్గొన్నారు.

# లేఔట్ల వద్ద గ్రామపంచాయతి ప్లెక్సీలు




**గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త**

గూడూరు మండల కేంద్రంలో అక్రమ లేఔట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో గ్రామపంచాయతి ఆధ్వర్యంలో శనివారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. ఏజెన్సీ షెడూ ౼ల్డు ప్రాంతంలో ఉన్న గూడూరు మండల కేంద్రంలో పలు చోట్ల వ్యవసాయభూములను చదును చేసి ఎలాంటి లేఔట్ అనుమతి లేకుండా ప్లాట్లు చేసి విక్రయిస్తున్న వ్యవహారంపై కొన్ని రోజులుగా పలు విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలో గ్రామపంచాయతి అధికారులు స్పందించారు. ఈమేరకు శనివారం పంచాయతి కార్యదర్శి భీమానాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ లేఔట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో హెచ చ్చరికల ప్లెక్సీలు ఏర్పాటు చేసారు. లేఔట్లకు టౌన్‌ప్లానింగ్, గ్రామపంచాయతి, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని, ఈ భూములను అమ్మినా కొన్నా చట్ట రీత్యానేరమని ఆ ప్లెక్సీల్లో పేర్కొన్నారు. వ్యసాయభూములనే కాకుండా చెరువు శిఖం భూములను కూడా ఆక్రమించుకొని అ క్రమ లేఔట్లు చేస్తూ ఇళ్లస్థలాల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆదివాసీ, గిరిజన సంఘాలు, ఆయకట్టు రైతులు ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. తాజాగా సోషల్‌మీడియాలో కూడా ఈ లేఔట్ల వ్యవహారంపై పెట్టిన పోస్టులు కూడా వైరలయ్యాయి. దీంతో అప్రమత్తమైన గ్రామపంచాయతి తమ వంతు చర్యలకు శ్రీకారం చుట్టింది. లేఔట్లుగా గుర్తించిన భూముల యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఈ హెచ్చరిక బోర్డులను తొలిగించే ప్రయత్నం చేస్తే సంబంధిత భూమి యజమానులపై చర్యలు తీసుకుంటామని

## ఘనంగా పోషమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



**పెగడపల్లి - ప్రభాతవార్త :**

మండలంలోని లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఎంపిటిసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, బతికపల్లి సర్పంచ్ శోభరాణి, మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, మాజీ మార్కెట్‌కమిటటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నాయకులు విజయ భాస్కర్, తోట మల్లేశం, మద్దెల సుధీర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్ర పటాలకు పాలాభిషేకం

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

వికలాంగులకు వెయ్యి రూపాయాలు ఫింఛను డబ్బులు పెంచుతామని సీఎం ప్రకటించినందును శనివారం పెగడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో వికలాంగులు, బిఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు మాదారపు కర్ణాకర్ రావు, జానీ పాష, మడిగల తిరుపతి, బోగ లక్ష్మీ నారయణ, వికలింగుల నాయకులు గొల్లపెల్లి శ్రీధర్, సురేష్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త మల్లేష్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి వార్త దినపత్రిక జర్నలిస్టు ఆరెల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింద చంద్రమౌళి, నారాయణదాసు అశోక్, కోశాధికారి బెజ్జంకి నరేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కళవేన రాజేందర్, సాబీర్ పాషా, కొలిపాక కృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మల్లేష్ మిత్రులు తుంగ రాజ్‌కుమార్, సంకె రాంమూర్తి, మిడుదుల రాజు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం



**రామడుగు ప్రభాతవార్త:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సభలో దివ్యాంగులకు 1000 రూపాయల పెన్షన్ పెంచిన సందర్భంగా మండల కేంద్రంలో దివ్యాంగులు ఆద్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్, కేటిఆర్, వినోద్‌కుమార్ స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటాలకు పాలాబిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఆసరానిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం మండల అద్యక్షులు చిమ్మల శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, బత్తిని అంజయ్య, పొన్నం సంతోష్, చేని రాజు, మొగిలి కుమార్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గోన్నారు.

## సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ వికలాంగుల పెన్షన్ రూ. 3016 నుండి రూ. 4016 పెంచిన సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో వికలాంగులు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులు జాబితాలో పద్మశాలీలను చేర్చాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**

పద్మశాలీలను కులవృత్తుల జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు పద్మశాలి జాగృతి సమితి అద్యక్షులు కొండ గంగయ్య ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేస్తూ పద్మశాలీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బిసి కులవృత్తుల జాబితాలో చేనేత లేకపోవడం బాదకరమని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. చేనేత కులంలో అనేకమంది వృత్తిపై ఆదారపడి బ్రతికేవారు ఉన్నారని వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని అన్నారు. ప్రభుత్వం బిసిలకు అందించే లక్ష రూపాయలను చేనేత కుటుంబాలకు కూడా అందించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి సాయం

**గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం గ్రామంలో ఇటీవల ఉగ్గె కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభు ౼లను ఆ గ్రామ యంగ్ ఇండియా సేవాసమితి ప్రతినిధులు శనివారం పరామర్శించారు. ఈమేరకు కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కేజీల బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, మైదం రాజు, కృష్ణ, వేణు, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సంప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

**గూడూరు, జూన్ 10, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. ఈనెల 12 నుండి ప్రారంభం కానున్న సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరీక్షా కేం ద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం వారికి ఉదయం 9 నుండి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు పరీక్షా సమయంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులం, దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, స్థానిక ప్రైవేటు కళాశాలకు చెందిన విద్యార్థులు ఈ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

## రైసుమిల్లులో అగ్నిప్రమాదం

**కేసముద్రం, జూన్ 10, ప్రభాతవార్త**

మండలంలోని విలేజి కేసముద్రం సమీపంలో ఉన్న మహదేవ్ రైస్ ఇండ స్ట్రీస్‌లో విద్యుత్ షార్ట్‌సరూ ౼్యట్ కారణంగా శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పెద్దమొత్తంలో నష్టం జరిగినట్లు మిల్లుయాజమాన్యం తెలిపింది. కాగా అగ్నిప్రమాద విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వెంటనే అక్కడికి చేరుకొని ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లు యాజమాన్యంతో మాట్లాడి అధైర్యపడవద్దంటూ ఓదార్చారు. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలో జరుగుతున్న అగ్నిప్రమాదాలను ధృష్టిలో ఉంచుకొని కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు నాయకులు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**చెన్నారావుపేట, జూన్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమంలో తమవంతు పాత్ర పోషించి ప్రజల వెన్నంటే ఉంటున్న పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో తగిన లబ్ధి జరగలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అలాంటి పాత్రికేయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి సంక్షేమ ఫలాలు అందించాలన్నారు. అంతేగాక కోవిడ్ విజృంభన లాక్‌డౌన్ సమయాల్లో పాత్రికేయుల కృషి వెలకట్టలేమన్నారు. ఎంతో మంది తమ ప్రాణాలు సైతం కోల్పోయారన్నారు. ఇలాంటి క్రమంలో ప్రభుత్వం వారి కుటుంబాలకు ఇండ్ల స్థలాలతో పాటు డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరి చేయాలన్నారు.

## కన్నుల పండుగ విగ్రహ ప్రతిష్టాపన

**ఖానాపురం, జూన్ 10, ప్రభాతవార్త**



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం, శివాలయంలో గత రెండు రోజుల నుండి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం విగ్రహ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట, ద్వజస్థంబ ప్రతిష్టలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, బత్తిని స్వప్న శ్రీనివాస్, నడిపెల్లి రాజేశ్వర్‌రావు దంపతులు, సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్ దంపతులతో పాటు పలువురు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో గ్రామ స్వరాజ్యం

## రూ.20లక్షలతో ప్రతి పంచాయతీకి పక్కాభవనం

## కేంద్రం విస్మరించినా పల్లెలను కాపాడుకుంటున్న కేసీఆర్

## రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు



**నెల్లికుదురు (తొర్రూరు రూరల్), ప్రభాతవార్త**

సిఎం కేసీఆర్ పాలనాదక్షతతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని పెద్దమంగ్యతండా, కంఠాయపాలెం గ్రామాల్లో ఒక్కో పంచాయతీకి రూ.20 నిధులు వెచ్చించి నిర్మించిన పంచాయతీ భవనాలను స్థానిక సర్పంచ్‌లు జాటోతు శారధరమేష్, నరెడ్ల శ్రీపాల్‌రెడ్డిలతో కలసి మంత్రి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం తండాలను గ్రామపంచాయతీలుగా చేశారన్నారు. పల్లెల్లో మరింత మెరుగైన పాలన అందించేందుకు పంచాయతీలకు శాశ్వత పక్కా భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. తెలంగాణలో పరిపాలన సౌలభ్యం కొసం మరో 23కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు పాలన మరింత చేరడానికి రాష్ట్రంలో 68మున్సిపాలిటిలు ఉండగా 142కి పెంచారని, మున్సిపల్ కార్పోరేషన్‌లు 6నుండి 13కి పెంచారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ పార్టీని అగ్రస్థానంలో నిలబెడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్‌బాబు, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, తహశీల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపిడివో సింగారపు కుమార్, ఎంపిటిసిలు పల్లె దేవమ్మ, బత్తుల మల్లమ్మ, పిఏసిఎస్ డైరెక్టర్ టికునాయక్, ఎంపివో గౌస్, ఎపివో పార్థసారధి, జిబి భూదాత టీకు, కిషన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి నీరజ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, యాకేష్, ధర్మ, లింగ, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన దినోత్సవం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, డీసీపీ సీతారాం హాజరుకాగా, జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావం తరువాత పరిపాలన సౌలభ్యం సులభతరం అయ్యిందని, త్వరితగతిన ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని, జిల్లాలోనూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని, జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజల సంక్షేమంకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు. భూసమస్యల పరిష్కారం, వ్యవసాయం, సాగు, తాగునీరు, వైద్య ఆరోగ్య, ప్రతిశాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ సుపరిపాలన మరింత వేగంగా ప్రజలకు సేవలు అందించాలని కోరుతూ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం ఆలోచన విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం సీఎం ధృఢ సంకల్పంతో రాష్ట్రం ఏర్పడిందని, జిల్లాస్థాయి వరకు సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లా కరువు జిల్లాగా విలయతాండవం చేసిందని తాగు,సాగునీరుకు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, సీఎం పరిపాలనలో ప్రతి ఇంటికి తాగునీరు,



ప్రతి గుంటకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని ప్రతీ పౌరునికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా పనిచేయాలని, సమస్య ఎక్కడ ఉందో గుర్తించి ఎవరిస్థాయిలో వారు సమస్యను పరిష్కరించాలని సూచించారు. అంతకుముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథుల ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధిని విద్యార్థులు పేరిణి సంతోష్ బృందంచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిశాఖ నుంచి వారిప్రగతి నివేదికలు సమర్పించి ప్లెక్సీలు ప్రదర్శించారు. ఈ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బాల్దె సిద్దిలింగం, రాజు జిల్లాలోని అన్నిశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# ప్రపంచానికి విశ్వగురువుగా వెలుగొందుతున్న భారత్

## కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ, కేంద్ర సహకారశాఖ మంత్రి బీఎల్.వర్మ

**పాలకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త :**

భారత ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతు ప్రపంచదేశాలకే భారత్ విశ్వగురువుగా అవతరించిందని కేంద్ర ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖ, కేంద్ర సహకార శాఖ మంత్రి బీఎల్.వర్మ అన్నారు. నరేంద్రమోదీ పాలన పూర్తయి తొమ్మిదేళ్లు అవుతున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని శివంగార్డెన్‌లో జరిగిన సంయుక్త మోర్చాల సమ్మేళనం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఉచిత కరోనా నివారణ వాక్సిన్‌తోపాటు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీలకు నేరుగా నిధుల మంజూరు, దేశవ్యాప్త జాతీయ రహదారులు, కుటీర పరిశ్రమల స్థాపన, స్టార్టప్ ఇండియా, కిసాన్‌యోజన, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ముద్రా లోన్‌లు, మహిళలకు, దళితులకు బీసీలకు, ఇబీసీ కులాలకు ఎంప్లాయ్ మెంట్‌జనరేషన్ యోజన వంటి సుమారు 143పథకాలతో ప్రజల్లో మమేకమై పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కుటుంబ పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని, కులాల వారిగా సమాజాన్ని విచ్ఛిన్నం చేసేవిధంగా కుట్ర చేస్తుందని అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మానుకోట జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి



మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కోటేశ్వర్‌కుమార్, ఝాన్సీ, సృజన్, జి.నరేందర్, మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, కుమార్, సురేష్, ఉపేందర్, నవీన్‌రెడ్డి, సుధాకర్, రవి, కుమార్, యుగంధర్‌రెడ్డి, మారం రవికుమార్, రామారావు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం, మహదేవ్‌పూర్
జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల, దేవరుప్పుల, నర్మెట, పాలకుర్తి రూరల్
మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# పిజి వైద్య విద్యార్థి డా.సైఫ్ సస్పెండ్



(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి పిజి వైద్య విధ్యార్థిని వేదింపుల కారణంగా చనిపోయినట్లుగా పోలీసుల విచారణలో తేలిన విషయం తెలిసిందేనని అన్నారు. ఆ కారణం చేత డా.సైఫ్‌కు పడిన శిక్ష ప్రకారం పదమూడు మందితో కూడిన కళాశాల యాంటి ర్యాగింగ్ కమిటి తీసుకన్న నిర్ణయం మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.